

గుండెపోటుతో విద్యార్థి మృతి

టెన్త్‌క్లాస్ ట్యూషన్‌కు వెళ్తూ దారిలోనే..

- సైకిల్ తొక్కుతుండగా గుండెనొప్పి
- ఆసుపత్రికి తరలించేలోపు దుర్మరణం
- జగ్గయ్యపేటలో విషాదం



గణేశ్ (ఫైల్)

జగ్గయ్యపేట, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : చిన్న వయస్సులోనే మరో గుండె ఆగింది. స్థానిక కాగితాల బజార్‌కు చెందిన పదో తరగతి విద్యార్థి గుండెపోటుతో మృతిచెందడంతో విషాదఛాయలు అలముకున్నాయి. పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో పదో తరగతి మిగతా 6లో..



కోనేరులా కోనేరు సెంటర్

మరో గండం

జిల్లా రైతులను భయపెడుతున్న మరో వాయుగుండం

ఈ నెల 26, 27, 28 తేదీల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం

భారీ వర్షాలు రైతులను భయాందోళనకు గురిచేస్తున్నాయి. నాలుగైదు రోజులుగా కురుస్తున్న వర్షాలకు జిల్లాలోని పంట పొలాలు చాలావరకు నీటమునగగా, వరిపైరు నేలవాలింది. వారంలో కోతకు వస్తుందనగా, ఈ దుస్థితి ఏర్పడటంతో తల్లడిల్లిపోతున్న రైతుల నెత్తిన మరో పిడుగు పడింది. బంగాళా ఖాతంలో మరో వాయుగుండం ఏర్పడటంతో ఈనెల 26 నుంచి 28 వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికతో ఏం చేయాలో పాలుపోని స్థితిలో ఆవేదన చెందుతున్నారు.

- ఆరెంజ్ అలర్ట్‌ను జారీ చేసిన వాతావరణ శాఖ
- నాలుగైదు రోజులుగా కురుస్తున్న వర్షాలతోనే తీవ్రనష్టం
- నేలవాలుతున్న వరి, కూరగాయల తోటల్లో నిలబడిన నీరు
- వరికి బ్యాక్టీరియల్ లీఫ్ బ్లైట్, మానుగాయ తెగుళ్ల బెడద
- ఏం చేయాలో పాలుపోని స్థితిలో రైతుల ఆవేదన



వర్షాల ప్రభావంతో ఉయ్యూరులో నేలవాలిన వరిపైరు

ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం : వర్షం ఇప్పట్లో జిల్లాను వీడే సూచనలు కనిపించట్లేదు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో నాలుగైదు రోజులుగా వర్షాలు కురుస్తూనే ఉన్నాయి. ఇది చాలదన్నట్టుగా బంగాళాఖాతంలో తాజాగా శుక్రవారం మరో అల్పపీడనం ఏర్పడింది. శనివారం నాటికి తీవ్ర వాయుగుండంగా మారుతుందని, 26వ తేదీ నాటికి తుపానుగా రూపాంతరం చెందుతుందని వాతావరణ శాఖ హెచ్చరించింది. దీంతో ఈనెల 26 నుంచి 28వ తేదీ వరకు కోస్తాతీరానికి ఆరెంజ్ అలర్ట్‌ను జారీ చేశారు. భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ మిగతా 6లో..

ప్రమాదకరంగా కూరగాయల తోటలు

జిల్లాలోని మోపిదేవి, తోట్లవల్లూరు, చల్లపల్లి, ఘంటసాల, పెనమలూరు, ఉయ్యూరు తదితర మండలాల్లో కూరగాయల తోటలున్నాయి. మోపిదేవి మండలం నాగాయతిప్ప, మోపిదేవిలంక, కొక్కిలిగడ్డ తదితర గ్రామాల్లో 20 రోజుల క్రితం టమోటా, మిర్చి మొక్కలు నాటారు. తోటల్లో భారీవర్షాల కారణంగా నీరు నిలబడి ఉండటంతో మొక్కలు చనిపోతాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. పసుపు తోటల్లోనూ నీరు నిలబడి ఉండటంతో మొక్కలు చనిపోతున్నాయని, వర్షం మరింత కురిస్తే పసుపు మొక్కలు చనిపోయే ప్రమాదం లేకపోలేదంటున్నారు.




- నాగుల చవితి ఏర్పాట్లు

నాగుల చవితిని పురస్కరించుకుని చోడవరంలోని లక్ష్మీనారాయణ సహిత నాగేంద్రస్వామి దేవాలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తుల కోసం ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడపనుంది.

కమర్షియల్ కొండపై వేటు

- సబార్డినేట్ శ్రీనివాసరావు సస్పెన్షన్

విజయవాడ, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : అధికారుల ఆదేశాలు లేకుండా సీవీటీ (చెకింగ్ వెహికల్ ట్యాక్స్) తనిఖీలకు వెళ్లి ట్రాన్స్‌పోర్టు వ్యాపారి నుంచి లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కిన వాణిజ్యపన్నుల శాఖ సబార్డినేట్ కొండపల్లి శ్రీనివాసరావుపై అధికారులు వేటు వేశారు. గవర్నరుపేట సర్కిల్‌లో పనిచేస్తున్న శ్రీనివాసరావు ఇటీవల వన్‌టౌన్‌లోని జెండాచెట్టు సెంటర్‌లో ఉన్న ట్రాన్స్‌పోర్టు కార్యాలయానికి వెళ్లి రూ.20 వేలు డిమాండ్ చేసి రూ.16 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్న విషయం తెలిసిందే. అతడిని కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించింది. దీనిపై శ్రీనివాసరావును వాణిజ్యపన్నుల శాఖ ఒకటో డివిజన్ అధికారులు సస్పెండ్ చేశారు.



కృష్ణాజిల్లాలో ధాన్యం సేకరణకు తీసుకునే వాహనాల విషయంలో వాహన యజమానులు, రవాణా అధికారుల మధ్య వివాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ ఏడాది జీపీఎస్ ఉన్న వాహనాలే సమకూర్చాలని నిర్ణయించడంతో సమస్య మొదలైంది.

జీపీఎస్

ధాన్యం సేకరణకు వాహనాల ఎంపికలో రచ్చ

- జీపీఎస్ ఉన్న వాహనాలే చూడాలని ఉన్నతాధికారుల ఆదేశాలు
- క్షేత్రస్థాయిలో జీపీఎస్ ఉన్న వాహనాలు దొరకని పరిస్థితి
- సొంత ఖర్చుతో ఏర్పాటు చేసుకోవాలని యజమానులకు సూచన
- వాహనాలు తీసుకోవడమే కాక ఈ గొడవ ఏంటని యజమానుల ఆగ్రహం
- సమస్యను జేటీసీకి తెలియజేసేందుకు సిద్ధమవుతున్న ఇన్‌స్పెక్టర్లు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : కృష్ణాజిల్లాలో ధాన్యం సేకరణకు సంబంధించి గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్ (జీపీఎస్) ఉన్న వాహనాలను సమకూర్చాలని రవాణా శాఖ జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ (జేటీసీ)కు ఆదేశాలు అందాయి. కానీ, క్షేత్రస్థాయిలో రవాణా శాఖ అధికారులకు జీపీఎస్‌తో కూడిన వాహనాలు దొరకని పరిస్థితి ఏర్పడింది. జీపీఎస్ పరికరాల ఖర్చుపై జిల్లా యంత్రాంగం నుంచి స్పష్టత లేకపోవటంతో వాటిని యజమానులే ఏర్పాటు చేసుకోవాలని రవాణా అధికారులు నిర్దేశిస్తున్నారు. 'అవసరానికి మా వాహనాలను బలవంతంగా తీసుకోవటమే కాకుండా.. జీపీఎస్‌లు ఏర్పాటు చేయమంటారా..' అంటూ వాహన యజమానులు రవాణా ఇన్‌స్పెక్టర్లపై ఎదురు మిగతా 6లో..



డీఎంహెచ్‌వోగా యుగంధర్ బాధ్యతల స్వీకారం 8 మోపిదేవిలో చవితి ఏర్పాట్లు

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

ఆఫీస్ చిరునామా : డి.నెం. 29-37-141, 2వ ఫ్లోర్, రామ మందిరం దగ్గర, ఏలూరు రోడ్డు, విజయవాడ - 520002.

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 లోని సెక్షన్ 13(2) క్రింద ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" గా పిలువబడేది, ఎన్‌సిఎల్‌టి బెంచ్-II చెన్నై, తేది.09-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేదీ నాటి కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ) ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిష్టర్డు కంపెనీ అయి ఉన్నాము మరియు శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 వద్ద తన రిజిష్టర్డు ఆఫీసును మరియు శాఖా కార్యాలయాన్ని, మచిలీపట్నం వద్ద కలిగి, నాన్ - బ్యాంకింగ్ ఫైనాన్స్ బ్యాంకింగ్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిష్టరై ఉన్నాము.

ఋణగ్రహీతలు/సహ-ఋణగ్రహీతలు/హామీదార్లు/ దిగువ తెలుపబడినవారు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి ఆర్థిక సహాయాన్ని వినియోగించుకొన్నారు. ఆర్థిక సహాయాన్ని వినియోగించుకొన్నప్పటికీ, గడువు తేదీల ప్రకారం వడ్డీ మరియు అసలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో అనేక సార్లు ఋణగ్రహీతలు/హామీదార్లు విఫలమైనారని మేము తెలియజేస్తున్నాము. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూలు 8తో చదువబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి సదరు ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించారు. నోటీసుల స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా చెల్లింపు తేదీ వరకు నోటీసులలో తెలిపిన మొత్తంపై కాంట్రాక్చువల్ రేటున తదుపరి వడ్డీతోపాటు నోటీసులలో తెలిపిన మొత్తం మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు వగైరాను చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/హామీదార్లు/తనఖా రుణగ్రస్తులను కోరుతూ SARFAESI చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) క్రింద ఇందులో తెలిపిన సంబంధిత తేదీలలో డిమాండ్ నోటీసులు జారీ చేశారు.

వారి చివరిగా తెలిపిన చిరునామాలోని వారికి జారీ చేయబడిన నోటీసులు అందచేయబడక తిరిగి వచ్చినందున సదరు విషయం గురించి బహిరంగ ప్రకటన రూపంలో వారికి సమాచారం ఇవ్వడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించు సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నిబంధనలను గమనించవల్సిందిగా రుణగ్రహీతలకు విజ్ఞప్తి.

ఋణగ్రహీత పేరు మరియు చిరునామా	ఎన్‌పిఎ తేది / ఋణ మొత్తం	డిమాండ్ నోటీసు తేది / బకాయి మొత్తం
Loan A/c No.: MCLPMTF1710200001 1. శేషం నగేష్ బాబు, తండ్రి: వెంకట నరసయ్య, డి.నెం.1-125, వద్లమన్నాదు గ్రామం, గుడ్లవల్లేరు మండలం, మచిలీపట్నం-521331, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్, 2. శేషం వెంకట నరసయ్య, తండ్రి: దివరావు, డి.నెం.1-125, వద్లమన్నాదు గ్రామం, గుడ్లవల్లేరు మండలం, మచిలీపట్నం-521331, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్, 3.శేషం పద్మావతి, భర్త: వెంకట నరసయ్య, డి.నెం.1-125, వద్లమన్నాదు గ్రామం, గుడ్లవల్లేరు మండలం, మచిలీపట్నం-521331, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్, 4. మండ కృష్ణ అర్జున రావు, తండ్రి: వెంకట నరసయ్య, 1-125, వద్లమన్నాదు గ్రామం, గుడ్లవల్లేరు మండలం, మచిలీపట్నం-521331, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్	30.11.2018 రూ. 15,00,000/-	29.09.2025 రూ.38,09,540/- (అక్షరాల ముప్పై ఎనిమిది లక్షల తొమ్మిది వేల అయిదు వందల నలభై రూపాయలు మాత్రమే)

స్థిరాస్తి షెడ్యూలు వివరములు : శేషం పద్మావతి గారికి చెందిన ఆస్తి : కృష్ణా జిల్లా, కవుతారం సబ్ రిజిస్ట్రీ, గుడ్లవల్లేరు మండలం, వద్లమన్నాదు గ్రామం మరియు గ్రామ పంచాయితీ ఏరియా, సమీప డోర్ నెం.2-1, ఆర్ఎస్ నెం.438/8, 439/1లోని 2138 చ॥గ॥లు లేదా 1787.368 చ॥మీ॥ల (1414+724 చ॥గ॥లు) ఖాళీ నివాస స్థలం యావత్తు ఆస్తి. 1414 చ॥గ॥లకు హద్దులు: తూర్పు : అద్దేపల్లి భారతమ్మ గారి ఆస్తి-113 అ॥లు, దక్షిణం : 2వ ఐటెమ్ ఆస్తి-120 అ॥లు, పడమర : శేషం వెంకట నరసయ్య గారి ఆస్తి-105.6 అ॥లు, ఉత్తరం : శేషం జనార్ధనరావు గారి ఆస్తి-113 అ॥లు. 724 చ॥గ॥లకు హద్దులు: తూర్పు : అద్దేపల్లి భారతమ్మ గారి ఆస్తి-34 అ॥లు, దక్షిణం : మాకుల రవికుమార్ గారి ఆస్తి-141 అ॥లు, పడమర : మండ నాగేశ్వరరావు గారి ఆస్తి-54 అ॥లు, ఉత్తరం : 1వ ఐటెమ్ ఆస్తి కొంతమేర మరియు శేషం వెంకట నరసయ్య గారి ఆస్తి కొంతమేర-155 అ॥లు.

పైన చెప్పబడిన పరిస్థితుల దృష్ట్యా ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్యత్ వడ్డీ మరియు వర్తించు ఛార్జీలతో పాటు పైన తెలిపిన విధంగా బకాయి మొత్తాలను చెల్లించవల్సిందిగా పైన తెలిపిన ఋణగ్రహీతలు, సహ-ఋణగ్రహీతలు మరియు/లేదా వారి గ్యారంటార్ల (వర్తించినచోట)కు ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది లేనిచో, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 లోని సెక్షన్ 13(4) క్రింద మరియు ఇందులో వర్తించు నిబంధనల క్రింద ఋణగ్రహీతలు మరియు తనఖా రుణగ్రస్తుల యొక్క సెక్యూర్డ్ ఆస్తులు స్వాధీనత చేపట్టడంతో కలుపుకొని సెక్యూర్డ్ అసెట్స్ మీద ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల అనంతరం తదుపరి చర్యలు చేపట్టబడును. సదరు చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు వ్రాత పూర్వక సమ్మతి లేకుండా నోటీసులో తెలిపిన అతని సెక్యూర్డ్ అసెట్స్‌ను అమ్మకం, లీజు లేదా మరేదేని రూపంలో ఏ రుణగ్రహీతా బదిలీ చేయరాదని గమనించగలరు.

ప్రదేశం : మచిలీపట్నం — అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

बैंक ऑफ़ इंडिया బ్యాంక్ ఆఫ్ ఇండియా BOI

అసెట్ రికవరీ శాఖ

10-1-1199/2, PTI బిల్డింగ్, 3వ అంతస్తు, A.C. గార్డ్స్, హైదరాబాద్-500004, ఫోన్: 8919422100, 9160006393
ఇ-మెయిల్ : AssetrecoveryBranch.Telangana@bankofindia.bank.in

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8 (6) మరియు 9(1)తో చదువబడే SARFAESI చట్టం, 2002 క్రింద సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం కొరకు ప్రకటన

SARFAESI చట్టం, 2002 మరియు అందులో రూపొందించబడిన నియమాల క్రింద ఈ అమ్మకం ప్రకటన జారీ చేయడానికి మరియు అమ్మకం యొక్క అన్ని హక్కులను వినియోగించుకొనుటకు బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు పూర్తి హక్కులు కలిగి ఉన్నారు. బ్యాంక్ ఆఫ్ ఇండియా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/చార్జ్ చేసిన, బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిచే నిర్మాణాత్మక / భౌతిక స్వాధీనం చేసుకొనబడినట్టి దిగువ వివరించబడిన స్థిరాస్తులు దిగువ వివరించబడిన రుణగ్రహీతలు మరియు హామీదారుల నుండి బ్యాంక్ ఆఫ్ ఇండియా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించవలసిన దిగువ వివరించబడిన బకాయిలను రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉన్నది అలా", "అక్కడ ఏమున్నదో అది" మరియు "అక్కడ ఉన్నది ఉన్నట్లు" ప్రాతిపదికన 25.11.2025 తేదీన ఇ-వేలం ద్వారా విక్రయించబడునని మీకు / రుణగ్రహీతలకు / హామీదారులకు / తనఖాదారులకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

1) సాధారణ ప్రజానీకం మరియు ఆసక్తిగల కొనుగోలుదారులు ఏదేని ఆస్తి కొనుగోలుకు సంబంధించి బిడ్‌లో పాల్గొనుటకు ఏదేని విచారణ కొరకు మరియు ఇందుకు సంబంధించి అన్ని ఇతర విషయాల కొరకు (నియమ నిబంధనలలో తెలిపిన విధంగా వారి ఆన్‌లైన్ బిడ్ దాఖలు చేయుట మినహా) లేదా ఏదేని విచారణ వివరాలు పొందుటకు పైన తెలిపిన శాఖను సంప్రదించవలసినదిగా సూచించబడుచున్నారు. 2) మూడవ పార్టీలకు చెల్లించవలసిన ఏదేని దాని కొరకు లేదా ఇందుకు సంబంధించి ఏదేని మూడవ పార్టీతో సాధారణ ప్రజానీకం ఆసక్తిగల కొనుగోలుదారులు/ ఏదేని చర్యలు/వ్యవహారాలు జరిపితే దానికి బ్యాంక్ ఎలాంటి బాధ్యత వహించదు/ జవాబుదారీ కాదు అని సాధారణ ప్రజానీకం/ ఆసక్తిగల కొనుగోలుదారులను హెచ్చరించడమైనది. అది వారి సొంత బాధ్యత మరియు వ్యయ ప్రయాసలపై నిర్వహించుకొనవచ్చును. 3) బిడ్డింగ్ ప్రాసెసింగ్ కోట్ చేసిన వారి అంతిమ బిడ్ మొత్తాన్ని మాత్రమే బ్యాంకుకు ఆస్తి యొక్క సఫలీకృత బిడ్డరుచే మొత్తం చెల్లించబడాలని కూడా తెలియజేయడమైనది (నియమ నిబంధనల ప్రకారం) + వర్తించు పన్నులు (అమ్మకం సర్టిఫికెట్ నమోదు నిమిత్తం TDS, స్టాంపు సుంకం, చార్జీలు/ఫీజులు బిడ్డరుచే విడిగా చెల్లించబడాలి. 4) ఏదేని SRO వద్ద ఆస్తి రిజిస్ట్రేషన్‌కు సంబంధించి బ్యాంక్‌కు తెలియని ఏదేని నిషేధం ఉన్నదేమోనని ఆస్తి నమోదు గురించి తమకుతాము కొనుగోలుదారులు సంతృప్తి చెందవలెను. 5) కాగోరు బిడ్డర్లు బిడ్ దాఖలు చేసే ముందు ఆస్తిపై ఏదేని చట్టబద్ధమైన / ప్రభుత్వ / మునిసిపాలిటీ క్లెయిమ్‌లు అనగా ఆస్తి పన్ను, ఎలక్ట్రిసిటీ, వాటర్, వెల్ఫేర్ అసోసియేషన్ నిర్వహణ బకాయిలు లేదా ఏదేని ఇతర బకాయిలు మొదలగు వాటి గురించి వివరాలు పొందవలెను మరియు తమకుతాము సంతృప్తి చెందవలెను. 6) సదరు ఇ-వేలం ఆస్తి / ఆస్తులకు సంబంధించి భవిష్యత్‌లో ఏదేని వ్యాజ్యాలు ఎదురయ్యే విషయంలో సదరు వేలం అట్టి వ్యాజ్యం ఫలితానికి లోబడి ఉంటుందని కాగోరు బిడ్డర్లు గమనించవలెను. 7) కాగోరు బిడ్డర్లు బిడ్ దాఖలు చేసే ముందు సరియైన / స్వతంత్ర విచారణ చేసుకోవలెను.

అమ్మకం తేది & సమయం : 25.11.2025 న ఉ. 11.00 గం. నుంచి సా. 5.00 గం. వరకు (అమ్మకం ముగిసే వరకు బహుళ విస్తరణలతో)

క్ర.సం.	మిగిలిన బకాయి మొత్తాలతో రుణగ్రహీతలు మరియు హామీదారుల వివరాలు
1.	M/s. క్రోసోల్ క్రాప్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్., 117/1వ అంతస్తు, ఈస్ట్ వింగ్, బ్లాక్-2, లైఫ్‌స్టైల్ ప్రక్కన, బేగంపేట, హైదరాబాద్ - 500016, M/s. క్రోసోల్ క్రాప్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్., డి.నం.16-130/12, సర్వే నం.183/1, అసెస్‌మెంట్ నం.1006, 3వ క్రాస్ ఎక్స్‌టెన్షన్, ఆటోనగర్, జెఆర్‌డి టాటా ఇండస్ట్రియల్ ఏరియా, కానూరు పెనమలూరు మండలం, విజయవాడ, కృష్ణా జిల్లా - 520007, శ్రీ నవీన్ బెలిడె, తండ్రి స్వర్గీయ బి.కామేశ్వరరావు, 403, లెజెండ్ అపార్ట్‌మెంట్, రేణుకా ఎన్‌క్లేవ్, రాజ్‌భవన్ రోడ్, హైదరాబాద్ - 500082, శ్రీమతి బెలిడె ఉమారాణి, భర్త బెలిడె నవీన్, 403, లెజెండ్ అపార్ట్‌మెంట్, రేణుకా ఎన్‌క్లేవ్, సోమాజిగూడ, రాజ్‌భవన్ రోడ్, హైదరాబాద్ - 500082, శ్రీ బెలిడె రాజేందర్, తండ్రి బెలిడె కామేశ్వరరావు, డి.నం.9-9-84, గిర్మాజి పేట, వరంగల్ - 506002, తెలంగాణ, శ్రీమతి బెలిడె విజయలక్ష్మి అలియాస్ బెలిడె లక్ష్మి, డి.నం.9-9-84, గిర్మాజి పేట, వరంగల్ - 506002, తెలంగాణ, - బకాయి మొత్తం: రూ.11,03,29,796.19 ప్లస్ చెల్లించిన ఏవైనా మొత్తాలు తగ్గించుకుని వ్యయాలు, ఖర్చులు వగైరా కలుపుకుని 30.06.2017 నుండి కాంట్రాక్చువల్ రేట్ వంతున వడ్డీ. ఆస్తి వివరణ: M/s. క్రోసోల్ క్రాప్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్., (గతంలో మెస్సర్స్ హేమశ్రీ బయోటెక్ ప్రైవేట్ లిమిటెడ్, 22.09.2015 నుండి కంపెనీ పేరు మారినది) పేరున పటమట సబ్ రిజిస్ట్రార్ అధికార పరిధిలో ఆంధ్రప్రదేశ్, కృష్ణా జిల్లా, పెనమలూరు మండలం, కానూరు గ్రామపంచాయతీ పరిధిలో జెఆర్‌డి డోర్ నం.16-130/12, అసెస్‌మెంట్ నం.1006, రీ సర్వే నం.183/1 గల ఆంధ్రప్రదేశ్, విజయవాడ, జెఆర్‌డి టాటా ఇండస్ట్రియల్ ఏరియా కానూరు, ఆటోనగర్, 3వ క్రాస్ ఎక్స్‌టెన్షన్ వద్ద ఎ.సి షీట్ షెడ్స్ మరియు గ్రౌండ్, మొదటి & రెండవ అంతస్తులు గల ఆర్‌సిసి భవనంతో ఇండస్ట్రియల్ సైట్ యొక్క 1546.02 చ.మీ.లకు సమానమగు 1849.028 చ.గజాల విస్తీర్ణం ఆస్తి యావత్తు. సరిహద్దులు:- ఉత్తరం: ఎర్రపోతు రాజారావు & అలపటి రత్నప్రసాద్‌కు చెందిన ఆస్తి, దక్షిణం: శ్రీ వీరమాచినేని వెంకటరత్నంకు చెందిన ఆస్తి, తూర్పు: రోడ్డు, పశ్చిమం: కొంత విస్తీర్ణం శ్రీమతి ఎలమంచిలి భారతికి చెందిన ఆస్తి & కొంత విస్తీర్ణం 40 అ.వెడల్పు రోడ్డు. MOD: 9475/2015 తేది 28.08.2015; SRO: విజయవాడ; సేల్ డీడ్ డాక్యుమెంట్ నం: 8512/2015 తేది 24.01.2015, SRO: విజయవాడ; స్వాధీనం: భౌతిక **రిజర్వు ధర : రూ.758.00 లక్షలు — బయానా : రూ.75.80లక్షలు — బిడ్ పెరుగుదల మొత్తం: రూ.1.00 లక్ష** మిగిలిన బకాయి మొత్తాలతో రుణగ్రహీతలు మరియు హామీదారుల వివరాలు M/s. శక్తిశ్రీ బయో క్రాప్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్, 403,లెజెండ్ అపార్ట్‌మెంట్ రేణుక ఎన్‌క్లేవ్, రాజ్ భవన్ రోడ్, హైదరాబాద్-82, శ్రీ నవీన్ బెలిడె, తండ్రి స్వర్గీయ బి.కామేశ్వరరావు, 403, లెజెండ్ అపార్ట్‌మెంట్ రేణుక ఎన్‌క్లేవ్, రాజ్ భవన్ రోడ్, హైదరాబాద్-500082. శ్రీ బెలిడె రాజేందర్, తండ్రి శ్రీ బెలిడె కామేశ్వరరావు డి.నం.9-9-84, గిర్మాజీపేట, వరంగల్-506002, తెలంగాణ. బకాయి మొత్తం రూ.7,70,57,519.18 ప్లస్ తిరిగి చెల్లించిన మొత్తాలు ఏవైనా ఉంటే తగ్గించుకుని వ్యయాలు, ఖర్చులతో 30.06.2017 నుండి కాంట్రాక్చువల్ రేట్ వంతున వడ్డీ మొత్తం. స్థిరాస్తి వివరణ: శ్రీ బెలిడె రాజేందర్ తండ్రి స్వర్గీయ బెలిడె కామేశ్వర రావు పేరున కలిగి నమోదైనట్టి వరంగల్ జాయింట్ సబ్ రిజిస్ట్రార్ మరియు రిజిస్ట్రేషన్ జిల్లా పరిధులలోని వరంగల్ సిటీ నగర పాలక సంస్థ పరిధులలోని 384.56 చ.మీటర్లకు సమానమైనట్టి 460 చ.గజాలు విస్తీర్ణం కలిగిన, వరంగల్ సిటీ & జిల్లా, గిర్మాజీపేట వద్ద గల ఎంపిఎల్ నం.9-9-84 కలిగిన ఆర్‌సిసి రూఫ్ నివాసిత ఇంటి ఆస్తి యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: మొదటి పార్టీకి కేటాయించిన ఇల్లు (ఇం.నం.9-9-85), దక్షిణం: శివ్వా మల్లయ్య ఇల్లు, తూర్పు: పి.రామలింగం ఇల్లు, పశ్చిమం: 30' రోడ్, MOD: 3911/2014, తేది 15.07.2014, ఎస్ఆర్‌వో: జనగామ. MOD : 6585/2014, తేది: 18.11.2014 ఎస్ఆర్‌వో: జనగామ: ఎంవోడి: 3597/2015 తేది 28.05.2015, ఎస్ఆర్‌వో: జనగామ, రిజిస్టర్డ్ పార్టిషన్ డీడ్ డాక్యుమెంట్ నం.9738/2006 తేది 31.10.2006, ఎస్ఆర్‌వో: వరంగల్, స్వాధీనం: లాంఛనప్రాయం. **రిజర్వు ధర : రూ.253.00 లక్షలు — బయానా : రూ.25.30 లక్షలు — బిడ్ పెరుగుదల మొత్తం: రూ.1.00 లక్ష**
2.	M/s సుమోహన్ ఇంజినీర్ ప్రైవేట్ లిమిటెడ్, ఫ్లాట్ నం.301, మినార్ అపార్ట్‌మెంట్స్, దక్కన్ టవర్స్, బషీర్‌బాగ్, హైదరాబాద్-500001, శ్రీ సీతారామ్ కుమార్ గొర్తి, మేనేజింగ్ డైరెక్టర్, ఫ్లాట్ నం.301, మినార్ అపార్ట్‌మెంట్స్, దక్కన్ టవర్స్, బషీర్‌బాగ్, హైదరాబాద్-500001, శ్రీమతి గొర్తి లక్ష్మి సుష్మ, భర్త శ్రీ సీతారామ్ కుమార్ గొర్తి ఫ్లాట్ నం.301, మినార్ అపార్ట్‌మెంట్స్, దక్కన్ టవర్స్, బషీర్‌బాగ్, హైదరాబాద్-500001, శ్రీ సి.ఎస్.ఎస్. కృష్ణ, ఫ్లాట్ నం.401, పద్మావతి ప్లాజా, తిరుమలనగర్, మౌలాలీ, హైదరాబాద్-500047, శ్రీ కె.నారాయణ్ రెడ్డి, ఫ్లాట్ నం.1, అస్‌బెస్టాస్ సిమెంట్స్ కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072, శ్రీ కాబోజీ బాలయ్య, ఇంటి నం.1-72, మల్లాపూర్, పోస్ట్ నాచారం, ఉప్పల్, హైదరాబాద్-500076, M/s. సఫా ఫ్యాబ్రిక్స్ ప్రైవేట్ లిమిటెడ్, ప్లాట్ నం.ఎ/28/1/14/డి, ఐడిఏ నాచారం, హైదరాబాద్-500076, M/s. గోల్కొండ కార్డ్ బోర్డ్స్ అండ్ కర్రుగేటెడ్ ప్యాకింగ్ ఇండస్ట్రీ, డి.నం.44-74/1, ఎపిఐఐసి ఐఏఎల్ఏ, మౌలాలీ, హైదరాబాద్-500040, కర్రుగేటెడ్ ప్యాకింగ్ ఇండస్ట్రీ, డి.నం.44-74/1, ఎపిఐఐసి,ఐఏఎల్ఏ, మౌలాలీ, హైదరాబాద్-500040, బకాయి మొత్తం రూ.17,75,23,370.23 ప్లస్ ఇప్పటికే చెల్లించిన ఏదేని మొత్తాలు తగ్గించుకుని వ్యయాలు, ఖర్చులతో 31.12.2015 నుండి కాంట్రాక్చువల్ రేట్ వంతున వడ్డీ మొత్తం. స్థిరాస్తి వివరణ: ఐటమ్ నం. 1:ఎ) శ్రీ జి.సీతారాం కుమార్ పేరున గల ఆం.ప్ర., కృష్ణా జిల్లా, కలిదిండి మండలం, వెంకటాపురం గ్రామం వద్ద మొత్తం విస్తీర్ణం ఎ.0-526 సెంట్లు, సర్వే నం.110/7బి1లో ఎ.0-91 సెంట్ల మొత్తంలో ఎ.0-26 సెంట్లు మరియు సర్వే నం.110/5లో ఎ.1-36 సెంట్ల మొత్తంలో ఎ.0-266 సెంట్ల విస్తీర్ణం కలిగిన భూమి మొత్తం ఆస్తి. సరిహద్దులు: ఉత్తరం: జనార్ధన మూర్తి భూమి, దక్షిణం: శ్రీ జి.సీతారాంకి కేటాయించబడిన భూమి, తూర్పు: చక్కా శేషం భూమి, పశ్చిమం: రోడ్, స్వాధీనం: వాస్తవిక. బి) శ్రీ జి.సీతారాం కుమార్ పేరున గల ఆం.ప్ర., కృష్ణా జిల్లా, కలిదిండి మండలం, వెంకటాపురం గ్రామం వద్ద రీ సర్వే నం.110/5లో ఎ.1-36 సెంట్లు మొత్తంలో ఎ.0-11 సెంట్ల విస్తీర్ణం కలిగిన భూమి ఆస్తి యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: రోడ్, దక్షిణం: గోర్తి సీతారాం కుమార్‌కు కేటాయించిన భూమి, తూర్పు: చక్కా శేషం భూమి, పశ్చిమం: శ్రీ జి.సీతారాం కుమార్ తండ్రి జి.సూర్య నారాయణ మూర్తికి కేటాయించిన భూమి, స్వాధీనం: వాస్తవిక. **రిజర్వు ధర : రూ.43.25 లక్షలు — బయానా : రూ.4.33 లక్షలు — బిడ్ పెరుగుదల మొత్తం: రూ.1.00 లక్ష** ఐటమ్ నం.2: ఎ) శ్రీ జి.సీతారాం కుమార్ పేరున గల ఆం.ప్ర.,కృష్ణా జిల్లా, కలిదిండి మండలం, వెంకటాపురం గ్రామం రీ-సర్వే నం.104/10 లో ఎ.0-45 సెంట్ల మొత్తంలో ఎ.0-15 సెంట్ల విస్తీర్ణం కలిగిన భూమి ఆస్తి యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: బండి దారి, దక్షిణం: జి.సూర్యనారాయణ మూర్తి భూమి, తూర్పు: సుంకర బోగేశ్వర రావు భూమి, పశ్చిమం: శ్రీ జి.సీతారాం తండ్రి జి.సూర్య నారాయణ మూర్తికి కేటాయించిన భూమి. బి) శ్రీ జి.సీతారాం కుమార్ పేరున గల ఆం.ప్ర., కృష్ణా జిల్లా, కలిదిండి మండలం, వెంకటాపురం గ్రామం వద్ద రీ సర్వే నం.104/14 లో ఎ.0-35 సెంట్ల మొత్తంలో ఎ.0-11 సెంట్ల విస్తీర్ణం కలిగిన భూమి మొత్తం ఆస్తి. సరిహద్దులు: ఉత్తరం: జాయింట్ లైన్, దక్షిణం: సుంకర బాపూజీ భూమి, తూర్పు: మర్రివాడ పాము భూమి, పశ్చిమం: శ్రీ జి.సీతారాం తండ్రి జి.సూర్యనారాయణ మూర్తికి చెందిన భూమి. సి) శ్రీ జి.సీతారాం కుమార్ పేరున గల ఆం.ప్ర.,కృష్ణా జిల్లా, కలిదిండి మండలం, వెంకటాపురం గ్రామం వద్ద రీ సర్వే నం.104/1 లో దానిపై టైల్డ్ హౌస్ మరియు ఎ.1-14 సెంట్ల మొత్తంలో ఎ.0-08 సెంట్ల విస్తీర్ణం కలిగిన భూమి ఆస్తి యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: పంచాయతీ (వీధి) రోడ్, దక్షిణం: గోర్తి వరప్రసాద్ తండ్రి జి.ఉపేంద్ర మూర్తికి కేటాయించిన భూమి, తూర్పు: శ్రీ జి.సీతారాం తండ్రి జి.సూర్య నారాయణ మూర్తికి కేటాయించిన భూమి, పశ్చిమం: రోడ్. డి) శ్రీ జి.సీతారాం కుమార్ పేరున గల ఆం.ప్ర.,కృష్ణా జిల్లా, కలిదిండి మండలం, వెంకటాపురం గ్రామం వద్ద రీ సర్వే నం.104/4 లో దానిపై టైల్డ్ హౌస్ మరియు ఎ.0-27 సెంట్ల మొత్తంలో ఎ.0-09 సెంట్ల విస్తీర్ణం కలిగిన భూమి ఆస్తి యావత్తు.సేల్ డీడ్‌లో సరిహద్దులు లేవు. MOD: 91/2013 తేది 17.01.2013 ఎస్ఆర్‌వో: కైకలూరు, రిజిస్టర్డ్ పార్టిషన్ డీడ్ డాక్యుమెంట్ నం.12/2012, తేది 18.08.2011, ఎస్ఆర్‌వో: కైకలూరు, 5.34 ఎకరాల కొరకు భూమి కన్వర్షన్ లెటర్ (వ్యవసాయం నుండి వ్యవసాయేతరం) రెవెన్యూ డివిజినల్ ఆఫీసర్, గుడివాడ ద్వారా జారీ చేయబడిన Ref No.D.Dis/Dt Krc/2556/2012, తేది: 16.03.2013 ప్రకారం. (ఐటమ్ 4సి & 4డి కన్వర్ట్ చేయబడలేదు అనగా 5.51-0.17= 5.34) **రిజర్వు ధర : రూ.17.53 లక్షలు — బయానా : రూ.1.76 లక్షలు — బిడ్ పెరుగుదల మొత్తం: రూ.0.50 లక్ష**
3.	M/s పుత్రజయ హోటల్స్ & రిసార్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఇం.నం. 2-11-1/3సి, స్తంభాలగరువు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522006. M/s పుత్రజయ హోటల్స్ & రిసార్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్, యూనిట్: హోటల్ గ్రీన్ స్టార్, సాయినగర్, బెంజ్ సర్కిల్ సమీపాన, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520010, శ్రీ బాలగాని బోసు బాబు, తండ్రి శ్రీ బాలగాని వెంకటేశ్వర్లు, డైరెక్టర్ మరియు హామీదారు, డోర్ నం.30-8-3, బాలగాని భవన్, అన్నదాన సమాజం రోడ్, దుర్గా అగ్రహారం రోడ్, కృష్ణా జిల్లా, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520002. శ్రీమతి అల వెంకటేశ్వరమ్మ, భర్త శ్రీ అల బొల్లయ్య (స్వర్గీయ), డైరెక్టర్ మరియు హామీదారు, డోర్ నం.1-126, పొత్తూరు, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522005, శ్రీ వాకా వెంకటేశ్వరరావు తండ్రి శ్రీ వాకా సాంబయ్య, డైరెక్టర్ & సిఇవో, డోర్ నం.74-24-30ఎ, కాకతీయ బజార్, అశోక్ నగర్, పటమట, కృష్ణా జిల్లా, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520007. శ్రీ చిలక చంద్రమౌళి, తండ్రి శ్రీ సిహెచ్. వెంకటేశ్వర్లు, హామీదారు, ఫ్లాట్ నం.సి-1, కనిష్క అపార్ట్‌మెంట్స్, 1వ క్రాస్ రోడ్, జెకెసి కాలేజ్ రోడ్, గుజ్జనగుండ్ల, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522006. శ్రీమతి అల వెంకటేశ్వరమ్మ, భర్త శ్రీ అల బొల్లయ్య (స్వర్గీయ), (స్వర్గీయ శ్రీ అల బొల్లయ్య న్యాయవారసులు), డోర్ నం. 1-126, పొత్తూరు, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522005. కుమారి అల మోహిత గంగ రాజు తండ్రి అల బొల్లయ్య, (స్వర్గీయ శ్రీ అల బొల్లయ్య న్యాయవారసులు) డోర్ నం.1-126, పొత్తూరు, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522005. శ్రీ అల వంశీ త్రినాథ్, తండ్రి అల బొల్లయ్య (స్వర్గీయ శ్రీ అల బొల్లయ్య న్యాయవారసులు) డోర్ నం.1-126, పొత్తూరు, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522005. కుమారి అల స్నేహ ప్రియ తండ్రి అల బొల్లయ్య (స్వర్గీయ శ్రీ అల బొల్లయ్య న్యాయవారసులు) డోర్ నం.1-126, పొత్తూరు, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522005. బకాయి మొత్తం: రూ.2,41,93,712.50 ప్లస్ చెల్లించిన ఏవైనా మొత్తాలు తగ్గించుకుని వ్యయాలు, ఖర్చులు, వగైరా కలుపుకొని క్యాష్ క్రెడిట్ మరియు కాలపరిమితి రుణ సౌకర్యాలకు సంబంధించి 30.12.2020 నుండి కాంట్రాక్చువల్ రేట్ వంతున వడ్డీ. స్థిరాస్తి వివరణ:శ్రీ అల బొల్లయ్య (స్వర్గీయ) పేరున కలిగిన ఆంధ్రప్రదేశ్, గుంటూరు జిల్లా, నల్లపాడు ఎస్ఆర్‌వో, పొత్తూరు గ్రామపంచాయతీ, డి.నం. 1-85/1 సమీపాన, ఆర్ఎస్ నం. 116-బి-1బి, 117-ఎ & 117-బి1 వద్ద గల 6417.84 చ.గజాలు లేదా 5366.13 చ.మీటర్లు విస్తీర్ణం కలిగిన భూమి ఆస్తి యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: ఇతరుల ఆస్తి, దక్షిణం: వేగు, తూర్పు: శ్రీమతి వేల్పూరి మస్తానమ్మ ఆస్తి, పశ్చిమం: శ్రీ చిమట సాంబశివరావు ఆస్తి, డాక్యుమెంట్ నం: 4434/2017 తేది 27.07.2017 SRO : నల్లపాడు, ఎంవోడి: 3729/2019 తేది 12.06.2019, SRO నల్లపాడు: స్వాధీనం: భౌతిక **రిజర్వు ధర : రూ.248.63 లక్షలు — బయానా : రూ.24.86 లక్షలు — బిడ్ పెరుగుదల మొత్తం: రూ.1.00 లక్ష**

నియమ నిబంధనలు: 1) ఆస్తి వివరాలు చూడడానికి https://baanknet.com/eauction-psb/x-login దర్శించండి. 2) వెబ్‌సైట్ https://baanknet.com/ eauction-psb/x-login ద్వారా 'ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ బిడ్డింగ్' ప్రక్రియ ద్వారా మాత్రమే వేలం అమ్మకం / బిడ్డింగ్ ఉంటుంది. 3) కాగోరు బిడ్డర్లు పోర్టల్ https://baanknet.com/eauction-psb/bidder-registration లో తమ పేర్లను ఆన్‌లైన్ రిజిస్టర్ చేసుకొని యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్ పొందవలెను. సదరు పోర్టల్‌లో ఆన్‌లైన్ ఇ-వేలంలో పాల్గొనుటకు వారు అప్పుడు అనుమతించబడతారు. బయానా వారి వాలెట్‌కు డిపాజిట్ చేయబడాలి. 4) ఏ సమయంలోనైనా కనీసం మొదటి బిడ్ పెంపుదల మొత్తం కంటే మీ బిడ్ మొత్తం రిజర్వు ధర కంటే ఎక్కువగా ఉండాలి మరియు బిడ్లు పైన తెలిపిన పోర్టల్ ద్వారా ఆన్‌లైన్ విధానంలో దాఖలు చేయాలి మరియు బిడ్డరు ఇ-వేలంలో పాల్గొనుటకు బయానా కొరకు వారి వాలెట్‌లో తగిన బ్యాలెన్స్‌ను కలిగియుండవలెను. 5) కాగోరు బిడ్డర్లు ఇ-వేలంలో నమోదు కొరకు మరియు పాల్గొనుట చెల్లుబాటగు ఇ-మెయిల్ చిరునామా & మొబైల్ నం. కలిగి ఉండవలెను. 6) బిడ్డర్లు ఇ-వేలం అమ్మకంలో వారి బిడ్లు దాఖలు చేయుటకు మరియు పాల్గొనే ముందు ఇ-వేలం అమ్మకం సవివర నియమ నిబంధనల కొరకు మా వెబ్‌సైట్ https://bankofindia.co.in/Tender దర్శించవలసిందిగా సూచించబడుతున్నారు. 7) సెక్యూర్డ్ క్రెడిటార్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్ https://baanknet.com/eauction-psb/home లో ఏర్పాటు చేయబడిన నియమ నిబంధనలకు లోబడి అమ్మకం ఉంటుంది. 8) సంబంధిత శాఖ యొక్క ముందస్తు అనుమతితో ఆస్తిని తనిఖీ చేసుకొనవచ్చును. సంప్రదించాల్సిన వారి వివరాలు పైన పొందుపర్చబడినవి. 9) అమ్మకం క్రింద కొనుగోలుదారులకు ఏదేని భూములను డీమార్కేట్ చేయడానికి బ్యాంకు బాధ్యత వహించదు.

గమనిక: సఫలీకృత బిడ్డర్లు బయానాతో కలుపుకొని అమ్మకం ధరలో 25 శాతాన్ని అమ్మకం యొక్క అదే రోజున లేదా మరుసటి పని రోజుకు మించకుండా చెల్లించవలెను మరియు అమ్మకం ధరలో మిగిలిన మొత్తాన్ని వారికి అమ్మకం తెలియజేయబడిన యొక్క అంగీకారం / నిర్ధారణ నుండి 15 రోజులలోగా చెల్లించవలెను. పైన పేర్కొన్న నిర్దేశిత గడువులోగా మొత్తంలో 25% మొత్తాన్ని లేదా మిగతా మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైనచో, అమ్మకం రద్దు చేయబడును మరియు ఈ బిడ్‌కు సంబంధించి బిడ్డర్లచే డిపాజిట్ చేయబడిన మొత్తం బిడ్డర్లకు ఎలాంటి తదుపరి నోటీసు లేకుండా జప్తు చేసుకోబడును. ఈ విషయంలో బిడ్డర్ల ఆస్తికి సంబంధించి లేదా అందులో భాగానికి అన్ని క్లెయిమ్‌లు వదులుకోవలసి ఉంటుంది. తదుపరిగా ఆస్తి విక్రయించబడును మరియు సఫలీకృత బిడ్డర్‌కు ఎలాంటి వడ్డీ చెల్లించబడదు మరియు తదుపరిగా ఎట్టి పరిస్థితులలోను బిడ్డర్లచే వడ్డీ చెల్లింపు కొరకు ఎలాంటి క్లెయిం చేయబడదు.

తేది: 22.10.2025, ప్రదేశం : హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా

పత్తిని చిత్తు చేస్తున్న వానలు!

పంటకు తీవ్ర నష్టం.. చేలల్లోనే నానుతున్న గింజలు

- నాన్చుడు వానతో సర్వనాశనం
- ఇలానే ఉంటే మొలకలు వచ్చే ప్రమాదం
- చేలల్లో తీత లేక ఎక్కడ పత్తి అక్కడే





పత్తి చెట్టు అడుగు భాగంలో నల్లగా మారిన కాయలు; వర్షాలకు గుడ్డిగా, నల్లగా, గట్టి ఉండలుగా మారిన పత్తి



(కంచికచర్ల/తిరువూరు/జి.కొండూరు-ఆంధ్రజ్యోతి)

ఎన్టీఆర్ జిల్లాలో ఈ ఏడాది 81,875 ఎకరాల్లో రైతులు పత్తి పంట సాగు చేశారు. నందిగామ, చందర్లపాడు, కంచికచర్ల, వీరులపాడు మండలాల్లో 31,500 ఎకరాల్లో సాగైంది. ఎకరానికి రూ.50 వేలకు పైగా పెట్టుబడి పెట్టారు. మొన్నటి వరకు పత్తిచేలు ఆశాజనకంగా ఉన్నాయి. మంచి దిగుబడి వస్తుందని రైతులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. అలాంటిది కాయలు పక్వానికి వచ్చే తరుణంలో అధిక వర్షాలు నిలువునా ముంచాయి. దాదాపుగా ప్రతిరోజూ ఏదో ఒక సమయంలో వర్షం పడుతూనే ఉంది. పల్లపు, లోతట్టు భూముల్లో నీళ్లు నిలవటం వల్ల వేరుకుళ్లు తెగులు సోకింది. చెట్లు నిలువునా చచ్చిపోతున్నాయి. చేలు గుబురుగా ఉండటం, గాలి తగలకపోవటంతో రోజుల తరబడి తేమ ఆరటం లేదు. తేమవల్ల ఫంగస్ తెగులు సోకటంతో తొలికాపు పూర్తిగా దెబ్బతిన్నది. కొంత భాగం పూత, పిందెలు రాలిపోయాయి. అడుగు భాగం కాయలు బూజు పట్టి నల్లగా మారాయి. పక్వానికి వచ్చిన కాయలు సరిగ్గా విచ్చుకోకుండా ముడుచుకుపోయాయి. ఒక్కో చెట్టుకు పది నుంచి 20 కాయల వరకు దెబ్బ తిన్నాయి. ఎకరానికి రెండు నుంచి మూడు క్వింటాళ్ల లోపు గుడ్డి పత్తి, కాయ పత్తి వస్తుంది. నల్లగా మారిన కాయలను పగుల కొట్టి పత్తి తీయాల్సి వస్తున్నది. పగిలిన కాయల్లోని పత్తి తడవటం వల్ల రంగు కూడా మారింది.

> జిల్లాలో పత్తి రైతుల పరిస్థితి దారుణంగా తయారైంది. ఎడతెగని వర్షాలు పత్తి చేల ఉసురు తీస్తుండగా, రైతులను నిలువునా నట్టేట ముంచుతున్నాయి. ఇప్పటికే లోతట్టు చేలు దెబ్బతినగా, అడుగు భాగం కాపు అంతా నాశనమైంది. తేమ ఆరకపోవటం వల్ల కాయలు బూజుపట్టి నల్లగా మారాయి. ఎకరానికి రెండు నుంచి మూడు క్వింటాళ్ల లోపు నాణ్యత లేని కాయ, గుడ్డి పత్తి వస్తున్నది. ఇంకా వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ అధికారులు చెపుతుండటంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

భారంగా మారిన పత్తి తీత కూలి..

చెట్టు అడుగుభాగంలో ఉన్న కాయపత్తి, గుడ్డిపత్తి తీయటానికి కూడా కూలీలు ముందుకు రావటం లేదు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు పత్తి తీతకు ఒక్కో కూలీకి రూ. రెండు వందలు తీసుకుంటున్నారు. పది మంది కూలీలు తీసినప్పటికీ క్వింటా పత్తి కూడా కావటం లేదు. పత్తికి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రూ.8,110లు. అయితే ఈ పత్తి నాణ్యత తక్కువ కావటం వల్ల మార్కెట్లో వ్యాపారులు కొనటం లేదు. దళారులు మాత్రం చాలా తక్కువ ధరకు అడుగుతున్నారు. క్వింటా రూ. 2వేల నుంచి రూ.4వేల లోపు కొంటున్నారు. ఈ గుడ్డి పత్తి, కాయ పత్తి అమ్మితే కూలీల ఖర్చులు కూడా రావటం కూడా గగనమవుతోందని రైతులు వాపోతున్నారు.

తగ్గనున్న దిగుబడి..

పత్తి చేలు దెబ్బతినటంతో దిగుబడి గణనీయంగా తగ్గుతుందని రైతులు చెబుతున్నారు. ఈ ఏడాది చేలు బాగుండటంతో పది క్వింటాళ్లకు పైగా దిగుబడి వస్తుందని ఆశించిన రైతులను అధిక వర్షాలు నీరుగార్చాయి. సాధారణంగా దీపావళికి రైతుల లోగిళ్లు పత్తి నిల్వలతో కళకళలాడుతుంటాయి. అలాంటిది ఇప్పుడు చూద్దామన్నా తెల్లని పత్తి కనిపించటం లేదు. ఇంకా వర్షాలు తగ్గకపోగా ప్రతి రోజూ ఏదోక సమయంలో పడుతూనే ఉన్నాయి. అల్పపీడనాల వల్ల వారం రోజులు వర్షాలు పడతాయని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తుండటంతో రైతులకు ఏమి చేయాలో పాలుపోవటం లేదు. ఇలాగే వర్షాలు పడితే ఇక పత్తి చేలు పూర్తిగా దెబ్బతింటాయి. దిగుబడులపై ఆశలు వదులుకోవాల్సి వస్తుంది. దీనికితోడు చేలను కాపాడుకునేందుకు రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. ఎరువులు వేస్తున్నారు. దీంతో పెట్టుబడి ఎక్కువైంది. ఇక వర్షాలు తగ్గితే మలికాపు అయినా దక్కుతుందన్న ఆశతో రైతులు ఉన్నారు.

తిరువూరు నియోజకవర్గ పరిధిలో ఈక్రాప్ నమోదు ప్రకారం మొత్తం 21,011 ఎకరాల్లో పత్తిసాగు జరుగుతుండగా, తిరువూరులో 2263 ఎకరాల్లో, ఎ.కొండూరు మండలంలో 6552 ఎకరాల్లో, గంపలగూడెం మండలంలో 11742 ఎకరాల్లో, విస్సన్నపేట మండలంలో 454 ఎకరాల్లో పత్తిసాగు జరుగుతుంది. ప్రస్తుతం చేలో పత్తి తీతలకు రైతాంగం సిద్ధం అవుతున్న తరుణంలో వర్షలకు, తీతకు వచ్చిన పత్తి తడిసి నల్లరంగుకు మారుతుండటంతో మార్కెట్‌లో కొనుగోలు జరగదని, పత్తితీత ఖర్చు అదనంగా తమపై పడుతుందనే భయం రైతుల్లో నెలకొంది. గతంలో మిర్చిసాగుచేసిన రైతాంగం, సాగులో వస్తున్న తెగుళ్లు.. సాగుకు తలకుమించిన ఖర్చు అవుతుండటం, మిర్చికోత కూలీ రాని పరిస్థితిల్లో ఈ ఏడాది మిర్చిరైతులు, పత్తిసాగు చేశారు.



చిరంజీవి సతీమణి సురేఖకు ప్రసాదం, పట్టువస్త్రాలు అందజేస్తున్న స్థానాచార్యుడు శివప్రసాద్ శర్మ

దుర్గమ్మ సేవలో చిరంజీవి సతీమణి సురేఖ

ఇంద్రకీలాద్రి, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : ఇంద్రకీలాద్రిపై దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానంలో కనకదుర్గమ్మను శుక్రవారం మెగాస్టార్ చిరంజీవి సతీమణి సురేఖ స్నేహితులు, బంధువులతో కలసి దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వారికి స్వాగతంపలికి అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం వేద పండితులు అమ్మవారి ఆశీస్సులు అందజేశారు. స్థానాచార్యుడు విష్ణుభొట్ల శివప్రసాద్ శర్మ అమ్మవారి పట్టువస్త్రాలు, లడ్డూ ప్రసాదం అందజేశారు.

సహస్రదీపార్చన సేవ



ఇంద్రకీలాద్రి : దుర్గగుడిలో కార్తీకమాసం సందర్భంగా శుక్రవారం రాత్రి సహస్ర దీపార్చన సేవ అత్యంత భక్తి నిష్ఠలతో సాగింది. అర్చక స్వాములు పూజలు నిర్వహించి, మంత్ర పుష్పం, ఆశీర్వచనం, తీర్థ ప్రసాద స్వీకరణ చేశారు. సహస్రలింగార్చన, సహస్రదీపార్చన, ఊంజల్ సేవలలో ఉభయదాతలు, భక్తులు పాల్గొన్నారు. ప్రదోష కాలములో 'మహా నివేదన', పంచ హారతులు, చతుర్వేద స్వస్తి జరిగాయి. భక్తులచే ప్రతిరోజూ సాయంత్రం 6.30 గంటలకు శ్రీమల్లేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం వద్ద దీపోత్సవం (ఆర్జిత సేవ) నిర్వహిస్తున్నారు.



ఎలక్ట్రిక్ వాహనాలను జెండా ఊపి ప్రారంభిస్తున్న ఈవో, చైర్మన్, బ్యాంక్ అధికారులు

దుర్గగుడికి కానుకగా 2 ఎలక్ట్రిక్ వాహనాలు

ఇంద్రకీలాద్రి : ఈవో వీకే శీనానాయక్ చొరవతో కరూర్ వైశ్యా బ్యాంక్ రెండు ఎలక్ట్రిక్ వాహనాలను దేవస్థానానికి విరాళంగా అందజేసింది. వీటిని కనకదుర్గ నగర్‌లోని నూతన సమాచార కేంద్రం వద్ద ఉంచి వృద్ధులు, అనారోగ్యంగా ఉన్నవారికి, దివ్యాంగులకు వినియోగించనున్నారు. రూ.18.36 లక్షల విలువైన రెండు ఎలక్ట్రిక్ వాహనాలను బ్యాంక్ డీజీఎం నెరల్లా రమేష్ శుక్రవారం ఈవో శీనానాయక్, చైర్మన్ బొర్రా రాధాకృష్ణల సమక్షంలో దేవస్థానానికి అందజేశారు.



నియామక పత్రాలతో ఉద్యోగులు, కేంద్ర మంత్రి, ఉన్నతాధికారులు

రోజ్‌గార్ మేళాతో 10 లక్షల మందికి ఉపాధి

- కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ

రైల్వేస్టేషన్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర ప్రభుత్వ రోజ్‌గార్ మేళా ద్వారా 10 లక్షల మందికి ఉపాధి లభిస్తుందని కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ అన్నారు. విజయవాడ డివిజనల్ రైల్వే ఆడిటోరియంలో రోజ్‌గార్ మేళా 17వ విడతలో భాగంగా కేంద్ర మంత్రి వివిధ విభాగాలకు సంబంధించి 69 మందికి ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. తొలుత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం దేశంలోని 40 ప్రాంతాల్లో నూతనంగా నియమితులైన అధికారులను ఉద్దేశించి వర్చువల్ మోడ్‌లో ప్రసంగించారు. అనంతరం కేంద్రమంత్రి మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌లోని రోజ్‌గార్ మేళాను విజయవాడ, విశాఖపట్నంలలో నిర్వహించారన్నారు. విజయవాడలో ఏడు వేర్వేరు కేంద్ర ప్రభుత్వ విభాగాల నుండి 69 మంది అభ్యర్థులు తమ నియామక ఉత్తర్వులను అందుకున్నారని తెలిపారు. వారిలో 45 మంది అభ్యర్థులు ఇండియన్ రైల్వేస్ నుంచి, 13 మంది పోస్టల్ శాఖ నుంచి, నలుగురు ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ నుంచి, ముగ్గురు హోం మంత్రిత్వ శాఖ నుంచి, ఇద్దరు ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా నుంచి, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇస్రో నుంచి ఒక్కొక్కరు ఉన్నారని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ సర్కిల్ చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్ బీపీ శ్రీదేవి, విజయవాడ డివిజన్ అదనపు డివిజనల్ రైల్వే మేనేజర్ (ఇన్‌ఫ్రాస్ట్రక్చర్) పిఇ ఎడ్విన్, విజయవాడ రీజియన్ పోస్ట్ మాస్టర్ జనరల్ డిఎస్‌వీఆర్ మూర్తి, ఐపీవోఎస్, పలువురు ప్రముఖులు హాజరయ్యారు.

అవయవదానంతో..
ముగ్గురికి ప్రాణదానం



సీహెచ్ ప్రసాద్ (ఫైల్)

తాడేపల్లి టౌన్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): బ్రెయిన్ డెడ్ అయిన యువకుడి అవయవదానం ముగ్గురి జీవితాల్లో వెలుగులు నింపింది. మణిపాల్ వైద్యులు తెలిపిన వివరాల ప్రకారం.. పల్నాడు జిల్లా పిడుగురాళ్లకు చెందిన సీహెచ్ ప్రసాద్ గత కొద్దికాలంగా తీవ్రమైన తలనొప్పితో బాధపడుతుండటంతో చికిత్స నిమిత్తం గుంటూరు పీపుల్స్ ట్రామా సెంటర్‌కు తీసుకెళ్లారు. పరీక్షించిన వైద్యులు ప్రసాద్ మెదడులో రక్తస్రావం వల్ల తలనొప్పి వస్తోందని తెలిపారు. మెరుగైన చికిత్స కోసం మణిపాల్ వైద్యశాలకు తరలించగా పరీక్షల అనంతరం ప్రసాద్ బ్రెయిన్ డెడ్‌కు గురైనట్టు వైద్యులు నిర్ధారించారు. కుటుంబ సభ్యుల అంగీకారంతో ఏపీ జీవన్‌దాన్ ట్రస్ట్ చైర్మన్ రాంబాబు, మణిపాల్ డైరెక్టర్ రామాంజనేయ రెడ్డి ఆధ్వర్యంలో అవయవదానం నిర్వహించారు. కాలేయం, ఒక కిడ్నీ మణిపాల్ ఆసుపత్రిలో ఇద్దరికి, మరో కిడ్నీని విజయవాడలోని విజయ హాస్పిటల్‌లో ఒకరికి ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయగా, కళ్లను ఎల్.వి.ప్రసాద్ ఐ ఆసుపత్రికి తరలించారు.

అర్హులందరికీ ఇళ్లు, స్థలాలు

- గత ప్రభుత్వం ఇచ్చిన స్థలాలు

గుదిబండలా మారాయి: మంత్రి పార్థసారథి

అమరావతి, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో అర్హులైన నిరుపేదలందరికీ ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పని చేస్తోందని గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వం నివాస యోగ్యం కాని, నిర్మాణాలకు అనువు కాని ప్రాంతాల్లో సెంటు, సెంటున్నర స్థలాలిచ్చి, ప్రజలకు గుదిబండగా మార్చిందని ఆరోపించారు. ఎక్కడైతే నిర్మాణాలు జరగలేదో అటువంటి లే అవుట్లలో లబ్ధిదారుల్ని ఒప్పించి, చట్టపరంగా వాటిని రద్దు చేసి, వారికి మళ్లీ రెండు, మూడు సెంట్లు ఇచ్చే అవకాశాన్ని మంత్రివర్గ ఉపసంఘ సమావేశంలో చర్చించినట్టు తెలిపారు. ఈ అంశంపై అధికారుల స్థాయిలో కూడా మరో సమావేశాన్ని నిర్వహించాక.. మంత్రివర్గ ఉప సంఘం భవిష్యత్ కార్యాచరణపై నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. ఇదే విధంగా జర్నలిస్టులకు స్థలాలు కేటాయించి, ఇళ్లు నిర్మించి ఇవ్వాలనేది తమ ప్రభుత్వ విధానమని తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో న్యాయపరమైన అడ్డంకులను అధిగమించేందుకు అడ్వొకేట్ జనరల్‌ను సంప్రదించి, వారి అభిప్రాయంపై సీఎంతో చర్చించి, తదుపరి సమావేశంలో తగిన నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పార్థసారథి

బాలకృష్ణపై వ్యాఖ్యలు సరికాదు: జగన్‌కు హితవు

ప్రముఖ సినీ నటుడు, టీడీపీ ఎమ్మెల్యే బాలకృష్ణపై జగన్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి పార్థసారథి మండిపడ్డారు. జగన్ అసెంబ్లీకి రాకుండా బాలకృష్ణ గురించి మాట్లాడడం మంచిది కాదని హితవు పలికారు. సహచర శాసనసభ్యుడి గురించి జగన్ ఇష్టానుసారం మాట్లాడడం మంచిపద్ధతి కాదన్నారు. ఆయన గురించి అభ్యంతరకరంగా ఎలా మాట్లాడతారని నిలదీశారు. విశాఖపట్నంలో డేటా సెంటర్ ఎవరు తెచ్చారో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసన్నారు. 2020లో జగన్ అదానీతో అగ్రిమెంట్ చేసుకుంటే ఎందుకు డేటా సెంటర్ పెట్టలేదని ప్రశ్నించారు. ఏపీకి రాకుండా అదానీ డేటా సెంటర్ ఎందుకు పారిపోయిందని నిలదీశారు. జగన్ దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలని సూచించారు.

డైట్‌లలో బోధన పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

అమరావతి, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): జిల్లా విద్య శిక్షణ సంస్థ(డైట్)ల్లో బోధనా పోస్టుల ఖాళీలను డెప్యుటేషన్ ప్రాతిపదికపై భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ జారీచేసినట్లు ఎస్‌సీఈఆర్‌టీ డైరెక్టర్ ఎంవీ కృష్ణారెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 29 వరకు దరఖాస్తులు స్వీకరిస్తారని, లీప్ యాప్ ద్వారా దరఖాస్తులు సమర్పించాలని పేర్కొన్నారు. నవంబరు 5 నుంచి 8వ తేదీ వరకు రాత పరీక్షలు నిర్వహించి, 13న ఫలితాలు ప్రకటిస్తామన్నారు. ఆ తర్వాత త్రిసభ్య కమిటీ ఇంటర్వ్యూలు నిర్వహిస్తుందని,రాత పరీక్ష, ఇంటర్వ్యూ మార్కుల ఆధారంగా తుది ఎంపిక జరుగుతుందని వివరించారు.

ముగిసిన కళా ఉత్సవ్-2025

అమరావతి : విద్యార్థులకు చదువుతో పాటు కళలు, సంస్కృతి పట్ల కూడా ఆసక్తి పెరిగేలా చూడాలని సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ బి.శ్రీనివాసరావు సూచించారు. పాఠశాల విద్యాశాఖ, ఎస్‌సీఈఆర్‌టీ ఆధ్వర్యంలో రెండురోజుల పాటు జరిగిన కళాఉత్సవ్-2025 ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 345 మంది విద్యార్థులు 12 రకాల కళారూపాలతో పోటీల్లో పాల్గొన్నారు. విజేతలకు శ్రీనివాసరావు బహుమతులు అందజేశారు.



కొడుకు మృతదేహం వద్ద రోదిస్తున్న తల్లి

గుండెపోటుతో..

(5వ పేజీ తరువాయి)

చదువుతున్న గోలి వెంకట గణేశ్ (15) శుక్రవారం ఉదయం 7 గంటలకు మార్కండేయ బజార్‌లో ఉన్న ట్యూషన్‌కు వెళ్లేందుకు సైకిల్‌పై బయల్దేరాడు. గుడి సమీపంలోకి రాగానే, సైకిల్ తొక్కలేక కింద పడిపోయాడు. స్థానికులు గమనించి ఆర్ఎంపీ వైద్యుడి దగ్గరకు తీసుకెళ్లారు. పల్స్ పడిపోవటంతో పాటు తలపై కంటి పక్కన దెబ్బ తగలడంతో వారు గణేశ్ తల్లి శిరీషకు సమాచారం అందించారు. అనంతరం గణేశ్‌ను ఆటోలో ప్రభుత్వాసుపత్రికి తరలించగా, అప్పటికే గుండెపోటుతో చనిపోయినట్టు వైద్యులు ధ్రువీకరించారు. గణేశ్ తండ్రి రామారావు ఐదేళ్ల కిందట హృద్రోగంతో చనిపోయాడు. శిరీష ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ కుమారుడిని చదివిస్తోంది. భర్తను, చేతికి అందివచ్చిన కొడుకును కోల్పోయి ఆ తల్లి గుండెలవిసేలా రోదించింది.

న్యాయస్థానంలో ఇదేం పద్ధతి!

- హత్య కేసు నిందితులపై న్యాయాధికారి ఆగ్రహం
- విచారణ జరుగుతుండగా వెళ్లిపోయిన నిందితులు

విజయవాడ, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి) : హత్య కేసులో విచారణకు హాజరైన నిందితులు కోర్టులో వ్యవహరించిన తీరుపై న్యాయాధికారి ఆగ్రహం వ్యక్తం చేశారు. సాక్షిని విచారిస్తున్న సమయంలో అనుమతి లేకుండా నిందితులు వరుసగా బయటకు వెళ్లిపోవడంపై మండిపడ్డారు. ఈ ఘటన విజయవాడలోని ఎనిమిదో అదనపు జిల్లా జడ్జికోర్టులో శుక్రవారం జరిగింది. విజయవాడ రూరల్ మండలం ప్రసాదంపాడులో 2011 జూలై నెలలో వడ్లమూడి మోహన్‌కృష్ణ అనే వ్యక్తిని దారుణంగా హత్య చేశారు. ఆయనను ఇంట్లో చంపేసి రోడ్డుపై పడేసి రోడ్డుప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నం చేశారు. దీనిపై పటమట పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసు విచారణ ఎనిమిదో ఏడీజే కోర్టులో జరుగుతోంది. ఈ కేసులో మొత్తం 15 మంది నిందితులు ఉండగా నలుగురు చనిపోయారు. మిగిలిన 11 మందిలో ఇద్దరు ఆబ్‌సెంట్ పిటిషన్ దాఖలు చేశారు. ఒకరిపై కోర్టు నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. ప్రధాన నిందితుడు వల్లభనేని నాగరాజు, ఏ2 బత్తుల పండుతోపాటు ఎనిమిది మంది హాజరయ్యారు. ఈ కేసు దర్యాప్తు అధికారిగా వ్యవహరించిన ప్రస్తుత జీఆర్పీ డీఎస్పీ రత్నరాజు సాక్ష్యం చెప్పడానికి కోర్టుకు శుక్రవారం వచ్చారు. ఆయన సాక్ష్యాన్ని న్యాయాధికారి డి.లక్ష్మి నమోదు చేస్తున్నారు.

ఇది జరుగుతుండగా కొంతమంది నిందితులు పదేపదే న్యాయాధికారి వద్దకు వెళ్లి ఏదో ఒక వంక చెప్పి బయటకు వెళ్తున్నారు. సాక్ష్యాన్ని రికార్డు చేస్తున్న సమయంలో ఇలా చేయడంతో న్యాయాధికారి వారిపై అసహనం వ్యక్తం చేశారు. సాక్ష్యం నమోదు సాయంత్రం వరకు జరుగుతుండగా నిందితులు తెలివితేటలు ప్రదర్శించారు. ఒక నిందితుడు బోనులో ఉండగా తమకు శిక్ష పడుతుందని భయంగా ఉందని, న్యాయాధికారి కాళ్లు పట్టుకుంటానని కన్నీరు పెట్టుకున్నాడు. దీనికి న్యాయాధికారి సర్దిచెప్పారు. విచారణకు వాయిదా కావాలని నిందితుల్లో కొంతమంది తరఫున న్యాయవాది పిటిషన్ దాఖలు చేశారు. కేసు విచారణ ఇప్పటికే ఆలస్యమైందని, ఇక సమయం ఇవ్వలేనని న్యాయాధికారి లక్ష్మి స్పష్టం చేశారు. దీనితో ఆ న్యాయవాది బయటకు వెళ్లి బోనులో ఉన్న నిందితులు ఒక్కొక్కరిని బయటకు పిలవడం మొదలుపెట్టారు. నిందితులు ఎదురుగా ఉన్న న్యాయాధికారి అనుమతి తీసుకోకుండా బయటకు వెళ్లిపోయాడు. దర్యాప్తు అధికారి సాక్ష్యం నమోదు పూర్తయ్యే సరికి బోనులో నలుగురు మాత్రమే నిందితులు కనిపించారు. ఒక నిందితుడు మాత్రం తన బంధువులు చనిపోయారని అనుమతి తీసుకుని వెళ్లిపోయాడు. దీనిపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. మిగిలిన నిందితులంతా ఏమయ్యారని ప్రశ్నించారు.అనుమతి లేకుండా ఎవరెవరు వెళ్లిపోయారో పేర్లు నమోదు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. కేసు డాకెట్‌పై వారి పేర్లు రాసి ఈ నిందితులు కోర్టు ధిక్కరణకు పాల్పడ్డారని హైకోర్టుకు రాశారు. అనంతరం విచారణను 27వ తేదీకి వాయిదా వేశారు.

మరో గండం

(5వ పేజీ తరువాయి)

హెచ్చరికలతో రైతులు బెంబేలెత్తిపోతున్నారు. కొద్దిరోజుల్లో వరికోతలు ప్రారంభం కానుండగా, ఈ తరుణంలో భారీ వర్షాల కారణంగా ఎలాంటి విపత్కర పరిస్థితులు ఏర్పడతాయోనని భయపడుతున్నారు.

వరికి తెగుళ్ల బెడద

జిల్లాలో ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో 1.60 లక్షల హెక్టార్లలో వరిసాగు జరిగింది. 70 శాతం మేర వరిపైరు ఈత, కంకులు పాలుపోసుకునే దశలో ఉంది. వారంలో కోతకు వచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. ఈ తరుణంలో నాలుగైదు రోజులుగా జిల్లావ్యాప్తంగా వర్షాలు కురుస్తుండటంతో పైరు నిత్యం తడుస్తూనే ఉంది. వరి ఈనిన తరువాత, కంకులు పాలుపోసుకునే దశలో వర్షం కురిస్తే గింజలు పగిలిపోయి, వాటిలోకి నీరుచేరి తాలు, తప్పలు (సందుతప్పలు) కొంతమేర ఏర్పడతాయని రైతులు చెబుతున్నారు. గాలులు వీస్తే కంకుల సుంకు రాలిపోతుందని, దీంతో గింజలు పాలు పోసుకోవని రైతులు అంటున్నారు. దీంతోపాటు వర్షాలు ఎక్కువ రోజులు పడుతుండటంతో వరికంకులు పాలుపోసుకునే దశలో రబ్బీసు తెగులు (బ్యాక్టీరియల్ లీఫ్ బ్లైట్) వ్యాపిస్తుందని, ప్రస్తుతం కంకిపాడు, తదితర మండలాల్లో ఈ తెగులు కనిపిస్తోందని చెబుతున్నారు. దీని నివారణకు మందులు లేవని, ఒక పొలంలో నుంచి నీరు మరో పొలంలోకి వెళ్తే దానిద్వారా ఈ తెగులు వ్యాపిస్తుందంటున్నారు. వరికంకులు పాలుపోసుకునే దశలో, గింజలు గట్టిపడే దశలో గంటల తరబడి వర్షం కురుస్తుండటంతో కంకులపై నీరు నిలబడి గింజలకు మానుగాయ తెగులు వ్యాపించే ప్రమాదం కూడా ఉందని పేర్కొంటున్నారు. ముతకరకాలైన ఎంటీయూ-1061కు మానుగాయ ఏర్పడుతుందని, ఈ ఏడాది వరిపైరు ఎత్తుగా పెరగడంతో వర్షాలు, గాలుల కారణంగా ఈతదశలోనే నేలవాలిపోతోందని, అలా అధిక రోజులు నీటిలోనే ఉంటే పైరు, కంకులు పాచిపోయి కుళ్లిపోయే ప్రమాదం కూడా ఉందని పేర్కొంటున్నారు. మెట్ట ప్రాంతాల్లో సాగుచేసిన మినుము పైరు పూతదశతో పాటు వివిధ దశల్లో ఉందని, అధిక రోజులు వర్షంలో తడవడం, పొలంలో నీరు నిలబడి ఉండటం వల్ల చనిపోయే ప్రమాదం ఉందని రైతులు చెబుతున్నారు.

జిల్లాలో వర్షపాతం

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి కారణంగా శుక్రవారం జిల్లాలోని పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీవర్షం కురిసింది. శుక్రవారం ఉదయం 8.30 గంటల వరకు గూడూరులో అత్యధికంగా 89.2 మిల్లీమీటర్లు, నాగాయలంకలో అత్యల్పంగా 19.4 మిల్లీమీటర్ల వర్షం కురవగా, సగటు 46.2 మిల్లీమీటర్లుగా నమోదైంది. శుక్రవారం రాత్రి సమయంలోనూ మచిలీపట్నం, మోపిదేవి తదితర ప్రాంతాల్లో వర్షం కురిసింది. మచిలీపట్నంలో ప్రధాన రహదారులపైకి నీరు చేరి వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. చల్లపల్లిలో 86.4 మిల్లీమీటర్లు, పమిడిముక్కలలో 71.6, ఘంటసాలలో 68.2, పెడనలో 64.0, మచిలీపట్నంలో 58.6, మొవ్వలో 56.0, గుడ్లవల్లేరులో 55.6, ఉయ్యూరులో 51.2, ఉంగుటూరులో 44.4, కంకిపాడులో 42.8, పెదపారుపూడిలో 42.6, మోపిదేవిలో 41.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

బీపీఎస్

(5వ పేజీ తరువాయి)

తిరుగుతున్నారు. ఈ పరిణామంతో ఇక తమ వల్ల కాదని రవాణా ఇన్‌స్పెక్టర్లు.. జేటీసీని కలిసి విన్నవించేందుకు సిద్ధమవుతున్నారు.

వివాదాలు ఇలా..

ప్రతి సీజన్‌లోనూ ధాన్యం సేకరించే సందర్భంలో వాహనాలను సమకూర్చే బాధ్యతలను జిల్లా ఉన్నతాధికారులు రవాణా అధికారులకు అప్పగిస్తుంటారు. రవాణా అధికారులు ట్రాలీలతో కూడిన ట్రాక్టర్లు, లారీలను తీసుకుంటారు. రైతు సేవాకేంద్రాల నుంచి కస్టమ్ మిల్స్‌కు ధాన్యాన్ని పంపటానికి ఈ వాహనాలను వినియోగిస్తారు. ఈసారి జీపీఎస్‌తో కూడిన వాహనాలను తీసుకోమని కృష్ణా జిల్లా యంత్రాంగం నిర్దేశించటంతో సమస్య మొదలైంది. చిన్న, మధ్య తరహా లారీలు, ట్రాలీ ట్రాక్టర్లకు చాలావరకు జీపీఎస్‌లు ఉండవు. నిర్దేశిత మిల్లులకు వెళ్తున్నాయా, లేదా అనేది తెలుసుకోవాలంటే కచ్చితంగా జీపీఎస్ అవసరం. ఇలాంటి సందర్భంలో జీపీఎస్ పరికరాలను జిల్లా యంత్రాంగమే ఏదైనా ఏజెన్సీకి అప్పగించి తీసుకున్న వాహనాలకు ఏర్పాటు చేయించాలి. అలాకాకుండా యజమానులే జీపీఎస్ పరికరాలను ఏర్పాటు చేసుకోవాలని నిర్దేశిస్తుండటం వివాదాలకు కారణమవుతోంది.

మండలానికి 150 వాహనాల సమీకరణ

కృష్ణా జిల్లావ్యాప్తంగా ప్రతి మండలానికి 150కు తగ్గకుండా వాహనాలను సమకూర్చాలని జిల్లా యంత్రాంగం రవాణా శాఖకు నిర్దేశించింది. అవనిగడ్డ, నాగాయలంక వంటి మండలాల్లో వాహనాలను సేకరించటం అధికారులకు కష్టంగా మారింది. సాధారణంగా జీపీఎస్ పరికరాలను జిల్లా యంత్రాంగమే ఏర్పాటు చేయాలి. ఇంతకు ముందు ఇదే జరిగింది. అలాకాకుండా రవాణా అధికారులకు ఖర్చుపై స్పష్టత ఎందుకు ఇవ్వట్లేదో అర్థంకాని పరిస్థితి. ఫలితంగా క్షేత్రస్థాయిలో వారం రోజులుగా గొడవలు జరుగుతున్నాయి.

జేటీసీ వద్దకు..

వాహనాల సేకరణ విషయంలో జీపీఎస్ పరికరాల ఏర్పాటుకు సంబంధించి యజమానులతో తలెత్తుతున్న గొడవల వల్ల తాము పడుతున్న ఇబ్బందులను జేటీసీకి వివరించేందుకు రవాణా ఇన్‌స్పెక్టర్లు సిద్ధమవుతున్నారు. రెండు రోజుల్లో ఆయన్ను కలిసి వ్యవహారం తేల్చాల్సిందిగా కోరనున్నారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్‌బర్డ్	135, 144, 155
చికెన్ విత్ స్కిన్	260
చికెన్ స్కిన్‌లెస్	270

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ. 560

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

ఉయ్యూరు, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): భారీ వర్షాల నేపథ్యంలో గ్రామాల్లో ముంపు సమస్య తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో శేషగిరిరావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం గ్రామపంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. పల్లపు ప్రాంతాల్లో వర్షపునీరు నిలువకుండా చూడాలన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధుల సమన్వయంతో చర్యలు చేపట్టాలన్నారు.



పంచాయతీ కార్యదర్శుల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో శేషగిరిరావు

ధాన్యం రవాణాకు వాహనాల రిజిస్ట్రేషన్ తప్పనిసరి



ఉంగుటూరు, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : సార్వా(ఖరీఫ్) ధాన్యం రవాణాకు వినియోగించే వాహనాలను రిజిస్ట్రేషన్ చేయించడంతోపాటు వాటికి జీపీఎస్‌ను తప్పనిసరిగా అమర్చాలని తహసీల్దార్ జాలాది విమలకుమారి అన్నారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఖరీఫ్ ధాన్యం సేకరణ ఏర్పాట్లపై రెవెన్యూ, వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏవో గద్దె రమేష్, ఏఈవో బి.దుర్గానాగేశ్వరరావు, డిప్యూటీ తహసీల్దార్ సీహెచ్ చిట్టిబాబు, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ (మచిలీపట్నం) జె.నారాయణస్వామి, ఆర్ఐ బి.సూర్యకాంతి, వీఆర్వోలు పాల్గొన్నారు.

పంచారామాలకు ప్రత్యేక బస్సులు

గన్నవరం, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఆర్టీసీ డిపో నుంచి పంచారామాల యాత్రకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు డిపో మేనేజర్ శివాజీ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కార్తీక మాసం సందర్భంగా పంచారామాలు దర్శించడానికి ఈ నెల 26, 27 తేదీలు, నవంబరు 2, 3, 9, 10, 16, 17 తేదీలలో సూపర్ లగ్జరీ బస్సులు నడుపుతున్నట్లు తెలిపారు. ఈ బస్సు ఉదయం 3గంటలకు బయలుదేరి అమరావతి, భీమవారం, పాలకొల్లు, ద్రాక్షరామం, సామర్లకోటలోని శివ క్షేత్రాలను దర్శించుకుని మరలా అదే రోజు రాత్రికి గన్నవరం చేరుతుందని డిపో మేనేజర్ తెలిపారు. ఇతర వివరాలకు 87909-96090, 73829-05633 నెంబర్‌లను సంప్రదించాలన్నారు.

నకిలీ మద్యం నిందితులను జైలుకు పంపడమే..

ప్రభుత్వ పారదర్శకతకు నిదర్శనం

ఎమ్మెల్యే బోడె ప్రసాద్

పెనమలూరు, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : నకిలీ మద్యం తయారీ దారులపై చర్యలు తీసుకొని వారిని జైళ్లకు పంపడం ప్రభుత్వ పారదర్శకతకు నిదర్శనం అని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. ప్రభుత్వం మద్యం బాటిళ్లపై క్యూఆర్ కోడ్‌లను ప్రవేశ పెట్టిన సందర్భంగా ఎమ్మెల్యే తాడిగడప మునిసిపాలిటీలో ఉన్న మద్యం దుకాణాలను తనిఖీ చేసి బాటిళ్లపై ఉన్న కోడ్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత వైసీపీ ప్రభుత్వంలో వైసీపీ నేతలు కల్తీ మద్యం తయారుచేసి, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడిన పరిస్థితిని ప్రజలు మరచిపోలేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో మద్యం సీసాలపై సాంకేతికతతో రూపొందించిన క్యూఆర్ కోడ్‌ల ద్వారా వినియోగదారులకు మద్యం తయారీకి సంబంధించిన పూర్తి వివరాలు తెలియపరుస్తున్నామని స్పష్టం చేశారు. వైసీపీ చేస్తున్న నిరాధార ఆరోపణలకు ముగింపు పలికేలా నూతన సాంకేతిక పరికరాన్ని కూడా మద్యం దుకాణాల్లో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. తద్వారా ఆండ్రాయిడ్ ఫోన్‌లు లేని వారు కూడా మద్యం తయారు, కల్తీకి సంబంధించిన వివరాలు చూడొచ్చని వివరించారు. ఎమ్మెల్యే వెంట కూటమి నేతలు అనుమోలు ప్రభాకరరావు, కోయ ఆనంద్‌ప్రసాద్ తదితరులు ఉన్నారు.



తాడిగడప మునిసిపాలిటీలోని ఒక మద్యం దుకాణంలో మద్యం బాటిళ్లపై క్యూఆర్ కోడ్‌లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బోడె ప్రసాద్

శ్మశాన వాటికకు ప్రహరీ నిర్మించండి

● డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు జనసైనికుల వినతి

గన్నవరం, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): గన్నవరం మండలం మాదల వారిగూడెం శివారు చనుపల్లివారిగూడెం గ్రామానికి చెందిన జనసైనికులు, గ్రామస్తులు డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌కు శ్మశాన వాటిక అభివృద్ధి కోసం వినతిపత్రాన్ని అందజేశారు. మండలంలోని కొండపావులూరు సర్వే నెంబర్ 6లోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజ్ మెంట్ (ఎన్ఐడీఎం)లో శుక్రవారం జరిగిన కార్యక్రమాన్ని ముగించుకుని రోడ్డు మార్గాన మంగళగిరి వెళుతుండగా చనుపల్లివారి గూడెంలో జనసైనికులు జెండాలతో నిలబడి వినతి పత్రాన్ని చూపుతుండగా కారును ఆయన ఆపారు. గ్రామంలోని ఎస్సీ శ్మశాన వాటికకు ప్రహరీ లేదని, దాని నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటికే శ్మశాన వాటిక ఆక్రమణకు గురైందని ఎన్నో సార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా ప్రయోజనం లేదని వినతిపత్రంలో పేర్కొన్నారు. వినతి పత్రాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తగిన చర్యలు తీసుకుంటామని గ్రామస్తులకు తెలిపారు. కోటేశ్వరరావు, ప్రకాష్, ప్రసన్నకుమార్, సంజయ్, చరణ్, సత్య, వినయ్ వినతిపత్రం ఇచ్చిన వారిలో ఉన్నారు.



చనుపల్లివారిగూడెంలో జనసైనికులు ఇచ్చిన వినతిపత్రాన్ని చదువుతున్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్





రైతులతో మాట్లాడుతున్న ఏవో శైలజ.. గండిగుంటలో వరిపొలాలు పరిశీలిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు

భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటల పరిశీలన

కంకిపాడు, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): నాలుగైదు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని వివిధ గ్రామాల్లో పంట పొలాలు దెబ్బతిన్నాయని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పద్మావతి తెలియజేశారు. మండలంలోని పునాదిపాడు, కోలవెన్ను, ప్రొద్దుటూరు గ్రామాల్లో శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ గత నాలుగైదు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జిల్లా వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో పంట పొలాలు నీట మునిగాయన్నారు. పంట పొలాల్లో నిలిచిన నీటిని తక్షణం బయటకు పోయే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులకు సూచించారు. చిరు పొట్ట దశలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త విజయ భాస్కర్ రెడ్డి, బి. నవీన్, ఏవో వి. ఉషారాణి, వీఏవోలు, రైతులు పాల్గొన్నారు.



రైతులతో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పద్మావతి

పెనమలూరు : ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో వరిపంటకు ఎలాంటి నష్టం ఉండదని పెనమలూరు మండల వ్యవసాయాధికారిణి శైలజ అన్నారు. శుక్రవారం చోడవరం గ్రామ వరిపొలాలను ఆమె తన సిబ్బందితో కలిసి పరిశీలించి రైతులతో మాట్లాడారు. మండలంలోని రైతు సేవా కేంద్రాల్లో ధాన్యం కొనుగోలుకు సంబంధించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, గ్రామ వ్యవసాయ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉయ్యూరు : గండిగుంటలో వరి పొలాలను వ్యవసాయ అధికారులు శుక్రవారం పరిశీలించారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వరిపొలాల్లో నీరులేకుండా చూసుకోవాలని, వర్షాలు తగ్గాక మానుగాయ రాకుండా హేక్సాకోనాజోల్ 2 ఎంఎల్ లేదా ప్రొపైకో నాజోల్ 1ఎంఎల్ పిచికారీ చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.పద్మావతి సూచించారు. వ్యవసాయ శాస్త్రవేత్త విజయ భాస్కరరెడ్డి, మండల వ్యవసాయ అధికారి నిస్సీగ్రేస్, విస్తరణ అధికారి మణిమాల పాల్గొని రైతులకు పలుసూచనలు చేశారు.

70 మందికి వైద్యపరీక్షలు

హనుమాన్‌జంక్షన్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఇందిరా నగర్ సత్యసాయి మందిరంలో శుక్రవారం సత్యసాయి సేవా సమితి బాపులపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. జంక్షన్ మెడివ్యాలీ హాస్పిటల్ సౌజన్యంతో నిర్వహించిన వైద్యశిబిరంలో 70 మందికి వైద్యపరీక్షలు జరిపి మందులు పంపిణీ చేశారు. గుండె, షుగర్, బీపీ. నేత్ర, దంత, చెవి, ముక్కు, గొంతు, ఎముక లకు సంబంధించి రోగ నిర్ధారణ పరీక్షలు జరిపి మందులు పంపిణీ చేశారు. హాస్పిటల్ ఎండీ రమేష్ చక్రవర్తి జ్యోతి ప్రజ్వలన చేసి శిబిరం ప్రారంభించారు. సమితి కన్వీనర్ బెక్కం వెంకటేశ్వరరావు, సభ్యులు నందూరి వేణుగోపాల్, కోసూరి సుకుమార్, మామిడి రామ్మోహన్ రావు, చలమలశెట్టి శ్రీనివాసరావు, బెక్కం శ్రీలక్ష్మీ తదితరులు పర్యవేక్షించారు. హాస్పిటల్ వైద్యులు పి.సుధ, వినీలా, హర్షిణీ తదితరులు పరీక్షలు జరిపి వైద్యసాయం అందజేశారు.

దేవతామూర్తులకు పట్టువస్త్రాల సమర్పణ

హనుమాన్‌జంక్షన్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : స్థానిక బాపులపాడు మల్లికార్జున స్వామి ఆలయంలో దేవతామూర్తులకు ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ గూడవల్లి వెంకట దుర్గాప్రసాద్ (చిన్నా), విజయకుమారి దంపతులు శుక్రవారం పట్టువస్త్రాలు సమర్పించారు. కార్తీకమాసం పురస్కరించుకొని ఆలయంలోని అన్ని దేవతామూర్తులకు వస్త్రాలు సమర్పించారు. ఆలయ అర్చకులు సామవేదం మారుతీశర్మ కార్తీకమాసం పూజా కార్యక్రమాల్లో భాగంగా మరకతలింగానికి మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వీరమాచనేని నాగయ్య, తమిరి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

గన్నవరం, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఆర్టీసీ డిపోలో ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోరుతూ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎర్ర రిబ్బన్లు ధరించి నిరసనను శుక్రవారం తెలియజేశారు. అసోసియేషన్ డిపో కార్యదర్శి నాగిరెడ్డి మాట్లాడుతూ, 50 ఏళ్లు దాటిన మహిళా కండక్టర్లకు సపరేట్ కీలు ఇవ్వాలని, డబుల్ డ్యూటీకి డబుల్ వేతనం ఇవ్వాలని, ఉద్యోగులందరికి లీవ్ పొజిషన్ కల్పించాలని తెలిపారు. డిపో అధ్యక్షులు కె. శ్రీనివాసరావు, శ్రీనివాసరావు, రాజు, ఆంజనేయులు పాల్గొన్నారు.

పాఠశాలకు బీరువా అందజేత

కంకిపాడు, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వపాఠశాల అభివృద్ధికి ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు ముందుకురావడం అభినందనీయమని మాజీ ఎంపీపీ దేవినేని రాజా అన్నారు. మండలంలోని ఈడుపుగల్లు ప్రాథమిక పాఠశాలకు అవసరమైన బీరువా, కబ్బోర్డు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా దేవినేని రాజా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని, ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో హెచ్‌ఎం అనిత, సర్పంచ్ పందిపాటి ఇందిర, దేవినేని అనీల్, నందమూరి మాధవ, గ్రామ పార్టీ అధ్యక్షులు షేక్ షకార్, పందిపాటి సుధాకర్ పాల్గొన్నారు.



యార్లగడ్డ వీరభద్రరావు భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

రిటైర్డ్ గణిత ప్రొఫెసర్

యార్లగడ్డ వీరభద్రరావు మృతి

ప్రసాదంపాడు, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి): ఎంతోమందిని భావి భారత పౌరులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దడంలో రిటైర్డ్ ప్రొఫెసర్ యార్లగడ్డ వీరభద్రరావు కృషి మరువలేనిదని, ఆయన మరణం బాధాకరమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పేర్కొన్నారు. శుక్రవారం విజయవాడ లయోలా కళాశాల రిటైర్డ్ గణిత ప్రొఫెసర్ యార్లగడ్డ వీరభద్రరావు(92) వృద్ధాప్యంతో బెంజిసర్కిల్ సమీపంలోని స్వగృహంలో తుదిశ్వాస విడిచారు. పెదనాన్న వరుసైన వీరభద్రరావు మరణ వార్తను తెలుసుకున్న ఎమ్మెల్యే వెంకట్రావు కుటుంబంతో కలిసి ఆయన భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వీర భద్ర రావు చివరికోరిక మేరకు ఆయన బౌతికకాయాన్ని వైద్య విద్యార్థుల పరిశోధన నిమిత్తం పిన్నమనేని వైద్య కళాశాలకు అందజేశారు.

పోలియో రహిత సమాజం కోసం కృషి చేయాలి

గన్నవరం, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రోటరి క్లబ్ ఆఫ్ గన్నవరం అధ్యక్షులు జీవి రవిబాబు, కార్యదర్శి కె.నాగరాజు అన్నారు. అంతర్జాతీయ పోలియో దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం స్థానిక పట్టణంలో ర్యాలీని నిర్వహించారు. రోటరియన్‌లు నర్రా సీతారామారావు, సురేష్‌బాబు, బాలకృష్ణ, కర్రా వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై వర్షపు నీరు

నిలిచిపోతున్న వాహనాల రాకపోకలు

గుణదల, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : చిన్నపాటి వర్షం కురిసినా వర్షపు నీరు జాతీయ రహదారిపై నిలిచిపోతుండటంతో ట్రాఫిక్ సమస్య తలనొప్పిగా తయారైందని డీసీపీ డాక్టర్ తిరు మలేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం భారీగా కురిసిన వర్షం కారణంగా వర్షపునీరు ప్రసాదంపాడు వద్ద జాతీయ రహదారిపై నిలిచిపోవడంతో క్షేత్రస్థాయిలో శుక్రవారం పరిశీలన చేశారు. సమస్యను పరిష్కరించేందుకు గ్రామ పంచాయతీ, నగరపాలక సంస్థ ఉన్నత అధికారులు దృష్టి పెట్టకపోతే సమస్య మరింత జటిలంగా తయారౌంతుందని చెప్పారు. వర్షపు నీరు జాతీయ రహదారిపై భారీగా నిలిచిపోవడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయంగా తయారైందన్నారు. నిత్యం వాహనాల మళ్లింపు భారంగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీలు వంశీధర్ గౌడ్, రామచంద్రరావు, ప్రసాదంపాడు టీడీపీ నాయకుడు సర్నాల బాలాజీ, ట్రాఫిక్ సీఐ రమేష్ కుమార్, ఎస్ఐ ఆదినారాయణ పాల్గొన్నారు,



వర్షాలకు నేలవాలిన వరిపైరు

ఉయ్యూరు, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : రెండురోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండల పరిధిలో పలుప్రాంతాల్లో వరిపైరు నేలవాలింది. కొన్ని గ్రామాల పరిధిలో వరికంకులు సుంకుపై ఉండి పాలు పోసుకునే స్థితిలో ఉండగా మరి కొన్ని చోట్ల కంకుల ధాన్యం గట్టిపడే స్థితిలో ఉన్న నేపథ్యంలో రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు, అడపాదడప వీస్తున్న గాలులకు ఏపుగా పెరిగిన వరి నేల వాలింది. ఈ పరిస్థితుల్లో వర్షాలు కురవడం వల్ల గింజలు తప్ప, తాలు, మానుగాయ ఏర్పడుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. కడవకొల్లు, వీరవల్లి, కాటూరు తదితర గ్రామాల్లో వరిపైరు నేలవాలడంతో పంటనష్టపోతామని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇంతటితో వర్షాలు ఆగితే కొంత మేరకైనా నష్టం తగ్గుతుందని అంటున్నారు. వర్షాలు వరి రైతులకు నష్టం వాటిల్లజేస్తాయని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు.

హనుమాన్‌జంక్షన్: వరద ముంపు పట్ల రైతులు అప్రమత్తంగా ఉండి పంటను కాపాడుకోవాలని బాపులపాడు ఏవో రంగనాథ్‌బాబు రైతులకు సూచించారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షంతో ముంపునకు గురయ్యే తిప్పనగుంట, అరుగొలను, కానుమోలు, ఓగిరాల తదితర గ్రామాలను శుక్రవారం సందర్శించి పంట పొలాలను పరిశీలించారు. ఎక్కడా ముంపు ప్రభావం కనిపించలేదని ఆయన తెలిపారు.

దీక్షాధారులకు నిత్యాన్నదానం

ఉంగుటూరు, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : ఆత్కూరు కనకదుర్గ ఆలయంలో అయ్యప్ప, భవానీ, శివ, గోవింద, ఆంజనేయ దీక్షాధారులకు నిర్వహిస్తున్న నిత్యాన్నదానం కార్యక్రమానికి దాతలు తమ వంతు సహకారాన్ని అందించడం అభినందనీయమని అయ్యప్ప అన్నదాన కమిటీ నిర్వాహకులు అన్నారు. శుక్రవారం గన్నవరం మండలం బుద్ధవరం శ్రీమణికంఠ పీఠంకు చెందిన బిక్ష(సద్ది)దాత ముద్రబోయిన వెంకట్రామయ్య(వెంకన్న)స్వామి, శివకుమారి దంపతులు తమ కుమారులు రామ్‌ప్రసాద్, కృష్ణవంశీలతో కలిసి ఆలయ ప్రాంగణంలో సుమారు 500మంది దీక్షాధారులకు భక్తిశ్రద్ధలతో అన్నదానం నిర్వహించారు. అనంతరం స్వాములందరికీ తాంబూలాలు అందజేశారు. గురుస్వాములు, గురు భవానీలు, కమిటీ పెద్దలు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి దైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

GOLD FINANCE

» బంగారం కొనబడును, బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు తీసుకుంటాం. (స్పాట్ క్యాష్) సంప్ర : 88024 89999
AJB-235849

BUILDING FOR SALE COMMERCIAL

» విజయవాడ వెటర్నరీ కాలనీ సర్వీసు రోడ్డులో బేకర్స్ ఇన్ దగ్గర 3 అంతస్థుల (291 గజాలు) కమర్షియల్ బిల్డింగ్ అమ్మకానికి కలదు. సంప్ర. 80087 92222
AJB-293

EDUCATION

» ఆంధ్రా, నాగార్జున యూనివర్శిటీల ద్వారా Degree, P.G, MBA, MCA, డైరెక్టు 10th ఒకే సం.లో ఇంటర్, భవ్య అకాడమి (Since : 2001) ✆ 99486 65678
AJB -115

DISTANCE EDUCATION

» శ్రీనివాస డిస్టెన్స్ ఎడ్యుకేషన్: 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్శిటీ ద్వారా BA, B.Com, B.Sc., M.Com, MBA, MCA. ✆ 99493 08940
AJB-235780

PLOT FOR SALE

» కంకిపాడు, ప్రొద్దుటూరు శివాలయం వీధిలో తూర్పు, 40 అడుగుల రోడ్డుతో CRDA లేఅవుట్ లో, ప్రహరీ, బోర్, కరెంట్‌తో 187.5 చ.గల ప్లాట్ అమ్మకం. Rs. 12,000/- గజం. 8885633111
AJB -1353

» విజయవాడ గొల్లపూడి, కంచికచర్ల, పరిటాల ఇబ్రహీంపట్నం, గన్నవరం పరిసర ప్రాంతాల్లో ప్లాట్లు అమ్మదలచిన, కొనదలచిన వారు సంప్రదించండి. : 93947 17262
AJB-259757

» విజయవాడ న్యూలాంచింగ్ ఓపెన్ ప్లాట్స్ & విల్లాస్. గన్నవరం to పురుషోత్తపట్నం 100 అ. రోడ్ HCL, మేధ, ఎయిర్‌పోర్ట్ 2 KM రాంకీ టవర్స్ ఎదురుగా 10 ఎకరాల CRDA, RERA 50% బ్యాంక్‌లోన్. గజం 21,500/- Hyma Prasad సెల్:99596 45468
AJB-314

FLATS FOR SALE

» కానూరు, మురళీనగర్, బల్లెంవారి వీధిలో E/W, న్యూ 3 BHK (1400 S.ft) ఫ్లాట్స్, కబోర్డ్స్, కారు పార్కింగ్., 56 లక్షలు. 8919570872 / 9642847736
AJB -1352

TO-LET

» ఊర్మిళనగర్, 100 అడుగుల మెయిన్ రోడ్డు, బ్రహ్మంగారి గుడిదగ్గర, నెలవారీ గోడౌన్ అద్దెకు విశాలమైన పార్కింగ్ సదుపాయం. సంప్రదించండి: ✆ 99483 54748
AJB-235774

WANTED

» విజయవాడ మెట్రోపాలిటన్ హోటల్ వారికి స్టాఫ్ కావలెను. ఫ్రంట్ ఆఫీసు అసిస్టెంట్ (Male), HK సూపర్‌వైజర్ (Need Hotel Exp), వెల్డర్, ఆకర్షణీయమైన జీతం. సంప్ర: 72888 85598
AJB-898

CHANGE OF NEAME

» నేను కె.ఎస్.డి. శశంక్ (పాతపేరు), తండ్రి : కె.వి.ఎన్.ఎల్.ఎన్. శ్రీనివాస్, నివాసం ప్లాట్ నెం.64, డోర్ నెం. 54-20/1-7, రోడ్ నెం.2, ఎన్.ఎ.సి. కళ్యాణమండపం దగ్గర, కమర్షియల్ టాక్సస్ కాలనీ, విజయవాడ. ఎన్.టి.ఆర్. జిల్లా-520008. నేను నాపేరును కొవ్వూరి షణ్ముక దత్త శశాంక్ (కొత్త పేరు) గా మార్చుకొనుచున్నాను. ఇక నుంచి నా పేరు కొవ్వూరి షణ్ముక దత్త శశాంక్ (కొత్త పేరు) (అన్ని భవిష్యత్ ప్రయోజనాల కోసం)
AJB-259758

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లైయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి











సుబ్రహ్మణ్యేశ్వరస్వామి

మోపిదేవిలో విస్తృత ఏర్పాట్లు

● నేడు నాగుల చవితి

మోపిదేవి, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం జరిగే నాగులచవితికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. స్వామివారికి జరిగే వార్షిక మహోత్సవాలలో నాగుల చవితి ఎంతో విశిష్టమైనది. పలు ప్రాంతాల నుంచి 50 వేల మందికిపైగా భక్తులు పుట్టలో పాలుపోసేందుకు వస్తారని అధికారుల అంచనా వేశారు. సంతానం లేని వారు, వివాహం కానీ వారు నాగులచవితి పర్వదినం సందర్భంగా పుట్టలో పాలుపోసి స్వామివారిని దర్శించుకుంటే కోరిన కోర్కెలు సిద్ధిస్తాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. తెల్లవారుజాము 2.30 గం టల నుంచే భక్తులు పుట్టలో పాలుపోసేందుకు ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో భక్తులకు ఏ విధమైన ఇబ్బందులు కలుగకుండా నాగపుట్ట వద్ద, స్వామివారి దర్శనం కల్పించేలా విస్తృత ఏర్పాట్లు చేశారు. ఆలయాన్ని చాందిని టెంట్లతో అలంకరించి విద్యుత్ దీపాలతో తీర్చిదిద్దారు. దేవస్థానం ఆధ్వర్యంలో భక్తులకు పులిహోర ప్రసాదం, మంచినీరు, చిన్న పిల్లలకు పాలు అందించనున్నట్లు ఈవో దాసరి శ్రీరామవరప్రసాదరావు తెలిపారు. అవనిగడ్డ డిఎస్పీ తాళ్లూరి విద్యశ్రీ ఆధ్వర్యంలో చల్లపల్లి సీఐ ఈశ్వరరావు, మోపిదేవి ఎస్సై సత్యనారాయణ ఆధ్వర్యంలో 150 మంది సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు.



ఆలయ ప్రాంగణంలో భక్తుల కోసం ఏర్పాట్లు



వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రతినిధులు

58 సర్జరీలకు ప్రత్యేక జీవో జారీ చేయాలి

● మంత్రి సత్యకుమార్‌కు ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఆఫీసర్స్ అసోసియేషన్ వినతి

విజయవాడ, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ అమలుచేసిన కేంద్ర ప్రభుత్వం ఆయుర్వేద వైద్యులకు అనుమతించిన 58 సర్జరీల కోసం రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేక జీవో జారీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వ మెడికల్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫీసర్స్ అధ్యక్షుడు డాక్టర్ టి.బుల్లయ్య కోరారు.

ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌ను సెక్రటేరియట్‌లోని ఆయన చాంబర్‌లో కలిసి ముఖ్యమైన అంశాలపై చర్చించారు. విలేజ్ క్లినిక్స్‌లో ఆయుర్వేద గ్రాడ్యుయేట్స్ నియామకం చేపట్టడంతో పాటు స్టేట్ మెడికల్ కౌన్సిల్ ఫర్ ఇండియన్ సిస్టం ఆఫ్ మెడిసిన్‌కు పాలక మండలి ఏర్పాటు చేయాలని కోరారు ప్రభుత్వ ఆయుర్వేద కాలేజీలకు స్థలాలు కేటాయించడంతో పాటు రెగ్యులర్ మెడికల్ ఆఫీసర్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. ప్రభుత్వ ఆయుర్వేద వైద్యులకు డీడీవో అధికారులు మంజూరు చేయాలన్నారు. వీటిపై సానుకూలంగా స్పందించిన మంత్రి తగిన చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఈ సమావేశంలో నేషనల్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.వేముల భాను ప్రకాష్, డాక్టర్ వి.శ్రీధర్, డాక్టర్ రాజ్ కమలాకర్, డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ జి.చినరాజు పాల్గొన్నారు.

ఆక్యుపంక్చర్ డే ఉత్సవాల బ్రోచర్ ఆవిష్కరణ

కానూరు, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): నవంబరు 1 నుంచి 16వ తేదీ వరకు జరిగే ప్రపంచ ఆక్యుపంక్చర్ డే ఉత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆక్యుపంక్చర్ డే ఉత్సవాల బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన ఆక్యుపంక్చర్ విధానం విశిష్టత ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆక్యుపంక్చర్ సైన్స్ ప్రాక్టీషనర్ అసోసియేషన్ ఆఫ్ భారత్ (ఏఎస్‌పీఏ భారత్) ఫౌండర్ అండ్ జనరల్ సెక్రటరీ డాక్టర్ మాకాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ముందు జాగ్రత్తలతో సురక్షిత ప్రయాణం

హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న స్లీపర్ బస్సులో అకస్మాత్తుగా చెలరేగిన మంటలు దావానంలా వ్యాపించి 19 మందిని బలిగొన్న ఉదంతం కలచివేస్తోంది. ఏసీ బస్సుల్లో అగ్ని ప్రమాదాలు జరిగితే ప్రాణ నష్టం తీవ్రంగా ఉంటుంది. అగ్నిప్రమాదాల నుంచి రక్షణకు అనుగుణంగా బస్సు ల నిర్మాణం లేకపోవడం వల్లనే ఈ తరహా నష్టాలు సంభవిస్తున్నాయి. అగ్నిమాపక, రవా ణా శాఖల నిబంధనలను అమలు చేయకపోతే ఆ బస్సులు ప్రాణాంతకమౌతాయి.

(ఆంధ్రజ్యోతి-విజయవాడసిటీ/ఇబ్రహీంపట్నం)

విజయవాడ నుంచి ఏసీ స్లీపర్ బస్సులు ప్రతిరోజూ కొన్ని వందల సంఖ్యలో దూర ప్రాంతాలకు వెళుతున్నాయి. హైదరాబాద్ , బెంగళూరు, చెన్నై, తిరుపతి, విశాఖపట్నం, చత్తీస్‌ఘడ్ తదితర ప్రాంతాలకు వెళుతుంటాయి. వీటిల్లో అగ్ని భద్రత ప్రామాణికాలతో ఎన్ని బస్సులు నడుస్తున్నాయనేది ప్రశ్నార్థకమే. కాలంతో పాటే వేగంగా పరుగులు తీసే ఈ బస్సులు అగ్ని భద్రత ప్రామాణికాలు పాటిస్తే సమాజం సురక్షితంగా ఉంటుంది.

బస్సుల యజమానులు ఏం చేయాలంటే..

ప్రయాణికుల భద్రతే ప్రధాన ప్రాధాన్యతగా బస్సుల యజమానులు నిత్యం గుర్తుంచుకోవాలి. బస్సుల్లో అగ్ని నిరోధక నిర్మాణం, అగ్ని గుర్తించే వ్యవస్థల ఏర్పాటు, ప్రమాదం జరిగితే అత్యవసరంగా బయటపడే మార్గాలు, డ్రైవర్, సహాయకులకు శిక్షణ, నియమిత పరిశోధన, నిర్వహణ వంటి వ్యవస్థలు రూపొందిస్తే పెను ప్రమాదం నుంచి రక్షణగా ఉంటాయని అగ్నిమాపక అధికారులు తెలియజేస్తున్నారు. బస్సు బాడీ నిర్మాణం చేసేటప్పుడే అగ్ని నిరోధిక మెటీరియల్ ఉపయోగించాలి. విద్యుత్ వైరింగ్ పూర్తిగా హైగ్రేడ్ ఇన్సులేషన్‌తో ఉండాలి. ఇంధన ట్యాంక్, ఇంధన లైన్‌ల డిజైన్ రక్షితంగా ఉండాలి. అగ్నిని గుర్తించేందుకు స్మోక్ డిటెక్టర్‌లు, హీట్ సెన్సార్‌లతో పాటు ప్రారంభ దశలోనే మంటలను గుర్తించేందుకు ఆటోమేటిక్ సిస్టమ్ ఉండాలి. ఊహించని రీతిలో చెలరేగిన అగ్నిని నిరోధించేందుకు ఆటోమేటిక్ ఫైర్ సప్రెషన్ సిస్టమ్ ఇంజన్ బే, ఇంధన ట్యాంక్ ప్రాంతంలో ఉండాలి. మాన్యువల్‌గా మంటలను ఆర్పే ఎక్స్టింగ్విషర్లు బస్సుల్లో అందుబాటులో ఉండాలి. బస్సు కింద ఫైర్ సప్రెషన్ సిస్టమ్ ఇన్‌స్టాల్ చేయాలి. మంటలు చెలరేగితే అత్యవసరంగా బయటపడేందుకు సరైన స్థానాల్లో నిష్క్రమణ ద్వారాలు, సులభంగా బయటకు తోయగలిగే అత్యవసర విండోస్ ఉండాలి. బస్సుల్లో జరిగే అగ్నిప్రమాదాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు డ్రైవర్‌కు, సహాయకులకు కచ్చితంగా తెలిసి ఉండాలి. ప్రమాద సమయంతో ఏ విధంగా ప్రవర్తించాలనే అంశాలపై వారికి శిక్షణ ఇవ్వాలి. విద్యుత్ వ్యవస్థలను, ఫైర్ ఎక్స్టింగ్విషర్లును, అన్ని భద్ర త వ్యవస్థలను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తుండాలి.



బస్సు ప్రయాణికులు ఏం చేయాలంటే..

ఫైర్ ఫైర్ అని గట్టిగా అరవాలి. మిగిలిన ప్రయాణికులకు ప్రమాద సమాచారాన్ని అం దించి అప్రమత్తం చేయాలి. డ్రైవర్‌కు తెలియజేసి వెంటనే బస్సును ఆపి అన్ని ద్వారాలు తెరిచేలా చూడాలి. భయపడి గందరగోళం చేయకూడదు. ధైర్యంగా ఉండాలి. దగ్గర్లో ఉన్న బయటకు వెళ్లే ద్వారాన్ని ఉపయోగించాలి. అత్యవసర కిటికీలను బ్రేక్ చేయాలి. ముందు వ్యక్తి బయటకు దూకిన తర్వాత మీరు దూకండి. దూకేటప్పుడు రెండు చేతులతో ముఖాన్ని కప్పుకోండి.

ప్రమాదం నుంచి బయటపడాలంటే..

ముఖాన్ని దుప్పటి లేదా బట్టతో ముఖాన్ని కప్పుకోవాలి.బయటపడే మార్గం తెలుసుకోండి. బస్సులో ఎక్కడ ఎగ్జిట్లు ఉన్నాయో ప్రయాణం ప్రారంభించే ముందే గమనించండి. సామాన్లకంటే జీవితం ముఖ్యం కనుక వాటిని వదిలేయండి. బస్సు నుంచి సురక్షితమైన దూరంలోకి వెళ్లండి. బయట పడిన తర్వాత బస్సు నుంచి కనీసం 50 అడుగుల దూరంలోకి వెళ్లండి. మీరు సురక్షితంగా ఉంటే ఇతరులకు సహాయం చేయండి. ముఖ్యంగా వృద్ధులు, పిల్లలకు సాయం చేయండి. శాంత మనస్సుతో వేగంగా ప్రతి స్పందించడం ద్వారా మీ జీవితాన్ని కాపాడుకోవచ్చు. ప్రయాణం ప్రారంభించే ముందే అత్యవసర ద్వారాల మార్గాలను గుర్తించడం ఎప్పుడూ మంచిది.

బస్సు ప్రమాద దుర్ఘటనపై మంత్రి కొల్లు రవీంద్ర, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల దిగ్భ్రాంతి

మచిలీపట్నం టౌన్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : కర్నూలు జిల్లాలో బస్సు ప్రమాదం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని గనులు, భూగర్భవనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కర్నూలు జిల్లా వింజమూరు మండలంలో ఒకే కుటుంబంలో నలుగురు మృతి చెందడంపై కొల్లు రవీంద్ర, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళుతున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు చిన్నటేకూరు వద్ద బైక్‌ను ఢీకొని మంటలు చెలరేగి బస్సు దగ్ధమైందన్నారు. ఈ ఘటనలో పలువురు ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరమని కొల్లు రవీంద్ర, కొనకళ్ల నారాయణరావు సంతాపం వ్యక్తం చేశారు. క్షతగాత్రులు త్వరగా కోలుకునేందుకు ప్రభుత్వం అన్ని విధాలా సాయం అందిస్తుందన్నారు.



మచిలీపట్నంలోని నాగపోతరావు సెంటర్‌లో వర్షపు నీరు



మోపిదేవిలంక వద్ద నీటమునిగిన మిర్చితోట

వీడని వర్షం..ముంపులో ప్రజల కష్టాలు

మచిలీపట్నం టౌన్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : అధిక వర్షాలకు నియోజకవర్గంలోని పలు ప్రాంతాలు ముంపులోనే ఉన్నాయి. వీడని వర్షంతో ప్రజలు నానా ఇబ్బందులు పడు తున్నారు. శుక్రవారం భారీ వర్షం కురవడంతో రోడ్లు జలమ యమయ్యాయి. బస్టాండ్ సెంటర్, జిల్లా కోర్టుసెంటర్, శ్రీనివాస నగర్, ఆర్టీసీ కాలనీ, సుందరయ్యనగర్, ఆదర్శ కాలనీ తదితర లోతట్టు ప్రాంతాల్లో వీధులు కాలువలను తలపించాయి. రాజుపేట, గొడుగుపేటల్లో చిన్న వీధులు సైతం నీళ్లు నిలిచాయి. ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. చిరు వ్యాపారాలు సాగలేదు.

ఫతుల్లాబాద్‌లో కూలిన గోడ

ఏతుల్లాబాద్‌లో భారీ వర్షాలకు డ్రైన్ పక్కన ఉన్న గోడ కూలింది. టీడీపీ కార్పొరేటర్ చిత్తజల్లు నాగరాము మునిసిపల్ ఇంజనీర్ల సాయంతో ఎక్స్‌కవేటర్‌తో రోడ్డుపై పడిన శిథిలాలను క్లియర్ చేయించారు. ఆర్టీసీ కాలనీ, శ్రీనివాసనగర్, బస్టాండ్ సెంటర్,జిల్లా కోర్టు సెంటర్లలో ఎక్స్‌కవేటర్ల సాయంతో డ్రెయిన్లలో పూడికతీయించారు. పల్లపు ప్రాంతాల్లోని నీటిని మోటార్లతో తోడిస్తున్నారు. మునిసిపల్ కమిషనర్ బాపిరాజు నగరంలో వర్షాన్ని సైతం లెక్క చేయకుండా విస్తృతంగా పర్యటించారు. పారిశుధ్య కార్మికులు బస్టాండ్ సెంటర్, జిల్లా కోర్టు సెంటర్లలో డ్రెయిన్లలో పూడికతొలగించారు. మురుగునీరు పారుదలకు తక్షణ చర్యలు చేపట్టారు. ఆదర్శనగర్, ఆర్టీసీ కాలనీలు ముంపు బాధ నుంచి వీడలేదు. ప్రజలు ఇళ్లల్లో నుంచి బయటకు వచ్చేందుకు వీలు లేకుండా పోయింది. ఆర్డీవో కార్యాలయం నీట మునిగింది. శ్రీనివాసనగర్, ఆర్టీసీ కాలనీల్లో టీడీపీ నాయకులు చిన్నం శివ తదితరులు సహాయక చర్యలు చేపట్టారు. 45వ డివిజన్‌లో టీడీపీ నాయకుడు పి.వి. ఫణికుమార్ కమిషనర్ బాపిరాజుతో కలసి డ్రైన్ల పూడిక తీయించారు. సబ్ జైలు డ్రైన్‌తో పాటు జిల్లా కోర్టు సెంటర్‌లోని డ్రైన్లను పునర్నిర్మిస్తున్నామని, ఇందుకు రూ. 15 లక్షలు నిధులు మంజూరయ్యాయని కమిషనర్ బాపిరాజు తెలిపారు.



నాగాయితిప్ప వద్ద పసుపు తోటలో వర్షపు నీరు

మంగినపూడి, హంసలదీవి బీచ్‌లకు పర్యాటకులు రావొద్దు

మచిలీపట్నం టౌన్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : తుపాను హెచ్చరికల దృష్ట్యా శనివారం మంగినపూడి బీచ్‌కు పర్యాటకులు రావొద్దని జిల్లా పర్యాటక శాఖాధికారి రామలక్ష్మణ తెలిపారు.

ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా పర్యాటకులు బీచ్‌కు రావొద్దన్నారు. మంగినపూడి బీచ్‌లో మెరైన్ పోలీసులతో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారని, పర్యాటకులన అనుమతించడం లేదని వివరించారు.



హంసలదీవి బీచ్ గేట్లు మూసివేత

కోడూరు : ప్రముఖ పర్యాటక కేంద్రం హంసలదీవి బీచ్ గేట్లు మరో రెండు రోజులపాటు మూసివేస్తున్నట్లు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ నాగమణి ఒక ప్రకటనలో తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో పాలకాయితిప్ప వద్ద ఉన్న బీచ్ గేట్లు ఈ నెల 25, 26 తేదీల వరకు మూసి ఉంటాయని తెలిపారు. పర్యాటకులు హంసలదీవి బీచ్ వద్దకు రావద్దని తెలిపారు.

నీటమునిగిన వాణిజ్య పంటలు

మోపిదేవి : ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మోపిదేవి మండలంలోని లంక గ్రామాల్లో వాణిజ్య, కూరగాయల పంటలు నీటమునిగాయి. మోపిదేవిలంక, నాగాయితిప్ప, అయోధ్య, కొక్కిలిగడ్డ, బొబ్బర్లంక గ్రామాల్లో పసుపు, అరటి, బొప్పాయి, కూరగాయల పంటలు సాగు చేస్తున్నారు. లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టగా, మరి కొద్ది రోజుల్లో పసుపు పంట చేతికి అందివచ్చే అవకాశం ఉంది. వారం రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలతో రోజుల తరబడి నీరు నిల్వ ఉండి పంటలు కుళ్లిపోయి చనిపోయే అవకాశం ఉందని రైతులు చెబుతున్నారు. ఎకరాకు రూ.50 వేలకు కౌలుకు తీసుకుని వేలాది రూపాయలు పెట్టుబడిగా పెట్టి పం టలు నాటడం జరిగింది. 20 రోజులు గడవగా, రోజుల తరబడి మిర్చి, టమాట తోటల్లో నీరు నిల్వ ఉన్నాయని, ఇప్పటికే మొక్కలు వడలిపోతున్నాయని తెలిపారు. మరికొన్ని రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతుండగా, ఆర్థికంగా తీవ్ర నష్టాలను ఎదుర్కోవాల్సి వస్తుందని రైతులు వాపోతున్నారు.

తపసిపూడి వద్ద రోడ్డు ప్రమాదం

ఇద్దరు యువకుల సహా 13 మందికి గాయాలు

మచిలీపట్నం టౌన్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : తపసిపూడి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో 11 మంది మహిళలు, బైక్‌పై వెళ్తున్న ఇద్దరు గాయపడ్డారు. రూరల్ ఎస్‌ఐ సత్యనారాయణ అందించిన వివరాలిలా ఉన్నాయి. జ్యూయలరీ పార్కులో రోల్డుగోల్డు పనులు చేసుకుని స్వగ్రామం తాళ్లపాలెం వెళ్తున్న సమయంలో విజయవాడ రాజరాజేశ్వరిపేట, సింగ్ నగర్‌లకు చెందిన నారగాని సాయిగణేష్, శ్రీనివాస్ మంగినపూడి బైక్‌పై తిరిగి వెళుతూ తపసిపూడి వద్ద ఆటోను ఢీకొన్నారు. దీంతో ఆటో బోల్తా పడింది. ఆటోలో ప్రయాణిస్తున్న డి.కౌసల్య, ఎం.శ్రీలత, టి.విజయ, ఉమాలక్ష్మి, రమ్య, టి.లక్ష్మి, శ్రావణి, ఆటో డ్రైవర్ పరసా శ్రీనివాస్, వై.నాగమణి, పద్మశ్రీ, సిహెచ్. భవానీ గాయపడ్డారు. బైక్‌పై వెళుతున్న సాయిగణేష్, శ్రీనివాస్‌లు గాయాలకు గురయ్యారు. గాయాలకు గురైన వారిని జిల్లా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. రూరల్ ఎస్‌ఐ సత్యనారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆటోలో సామర్థ్యానికి మించి కూలీలను ఎక్కించడం గమనార్హం.



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మహిళలు

డీఎంహెచ్‌వోగా యుగంధర్ బాధ్యతల స్వీకారం

మచిలీపట్నం టౌన్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : కృష్ణాజిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిగా టి. యుగంధర్ బాధ్యతలు శుక్రవారం స్వీకరించారు. అనంతపురం జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారిగా పనిచేస్తున్న యుగంధర్ పదోన్నతిపై కృష్ణాజిల్లా డీఎంహెచ్‌వోగా వచ్చారు. ఈ సందర్భంగా యుగంధర్‌ను ప్రభుత్వ వైద్యులు డాక్టర్ భాస్కరరెడ్డి, డాక్టర్ భానుమూర్తి మర్యాద పూర్వకంగా కలసి అభినందించారు. డీఎంహెచ్‌ఓ కార్యాలయంలోని వైద్యులు, సిబ్బంది యుగంధర్‌కు స్వాగతం పలికి అభినందనలు తెలిపారు.



బాధ్యతలు చేపడుతున్న డాక్టర్ యుగంధర్

రైల్వే పెండింగ్ ప్రాజెక్టులపై దృష్టి సారించండి : కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ

విజయవాడ సిటీ, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : విజయవాడ రైల్వే డివిజన్‌లోని పెండింగ్ ప్రాజెక్ట్ పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని రైల్వే అధికారులను కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ ఆదేశించారు. విజయవాడ రైల్వే స్టేషన్‌లో డీఆర్‌ఎం మోహిత్ సోనాకియా, ఇతర అధికారులతో మంత్రి శుక్రవారం భేటీ అయ్యా రు. నరసాపురం-కోటిపల్లి రైల్వే లైన్ పనులు ఆలస్యమవడానికి కారణాలను డీఆర్‌ఎంను అడిగి తెలుసుకున్నారు. మచిలీపట్నం-నరసాపురం రైల్వే లైన్ పనుల ప్రస్తుత స్థితి, అమృత్ స్టేషన్ పథకం ద్వారా భీమవరం, నరసాపురం, తాడేపల్లిగూడెం రైల్వే స్టేషన్లలో జరుగుతున్న పనుల పురోగతి, ఆధునిక సదుపాయాల కల్పనకు అదనపు నిధులు మంజూరు కోరుతూ తాను చేసిన ప్రతిపాదనలపై చర్చించారు. వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌తో పాటు పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లకు తాడేపల్లిగూడెంలో, శేషాద్రి ఎక్స్‌ప్రెస్‌కు అత్తిలి స్టేషన్‌లో హాల్ట్ కల్పించాల్సిన ఆవశ్యకతను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. నరసాపురం-అరుణాచలం ఎక్స్‌ప్రెస్‌ను పూర్తి స్థాయిలో రెగ్యులర్ చేయడం, నరసాపురం-వారణాసి ఎక్స్‌ప్రెస్ రైలు సౌకర్య కల్పింపడంపైనా చర్చించారు.



ఏఎంసీ చైర్మన్ల సమావేశంలో మాట్లాడుతున్న ఉయ్యూరు ఏఎంసీ చైర్మన్ కొండా ప్రవీణ్‌కుమార్

మార్కెట్ కమిటీలకు నిధులు మంజూరు చేయాలి

ఉయ్యూరు, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయ మార్కెట్ కమిటీలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని మచిలీపట్నం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఏఎంసీ చైర్మన్లతో జరిగిన సమావేశంలో తీర్మానించారు. ఉయ్యూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో శుక్రవారం జరిగిన ఏఎంసీ చైర్మన్ల సమావేశంలో నిధులు, ఇతర అంశాలకు సంబంధించి ఏకగ్రీవంగా తీర్మానించినట్టు ఉయ్యూరు ఏఎంసీ చైర్మన్ కొండా ప్రవీణ్‌కుమార్ తెలిపారు. రైతులకు అండగా ఉండేలా ఎరువులు, వ్యవసాయ ఉత్పత్తుల రవాణాకు డొంక రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని, రైతు బజార్ల నిర్వహణలో భాగస్వామ్యం ఉండాలని, మార్కెట్ కమిటీల ఆదాయవ్యయాల్లో స్వయం ప్రతిపత్తి ఉండాలని తీర్మానించినట్టు తెలిపారు. చైర్మన్లకు జిల్లా పరిధిలో ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రాధాన్యత ఉండాలని కోరామన్నారు. రూ.5 లక్షల లోపు నిధులు నామినేషన్ పద్ధతిలో ఇచ్చేలా చర్చించామన్నారు. ఎమ్మెల్యేలు, వ్యవసాయశాఖల ద్వారా సీఎం, డిప్యూటీ సీఎంల దృష్టికి తీసుకువెళ్లాలని తీర్మానించామన్నారు. ఏఎంసీల చైర్మన్లు అన్నే ధనకోటేశ్వరరావు, గూడవల్లి నరసింహారావు, తోట కనకదుర్గ, సీహెచ్ రవికుమార్, పొట్లూరి రవికుమార్, కె. వెంకటదుర్గాప్రసాద్,ఒడుగు తుల సీరావు, దోనేపూడి శివరామయ్య, జన్నుశోభన్ బాబు, కొల్లూరి వెంకటేశ్వరరావు సమావేశానికి హాజరయ్యారు.

ఆకాంక్షిత బ్లాకుల్లో సమగ్రాభివృద్ధికి కృషి

ఇబ్రహీంపట్నం / జి.కొండూరు, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను పారదర్శకంగా, జవాబుదారీతనంతో అమలు చేస్తూ సమష్టి కృషితో ఆకాంక్షిత బ్లాకుల్లో సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు నేషనల్ వాటర్ మిషన్ (ఎన్‌డబ్ల్యుఎం) డైరెక్టర్, కేంద్ర ప్రభారీ అధికారి నేలపట్ల అశోక్‌బాబు తెలిపారు. ఇబ్రహీంపట్నం మండలం కాచవరంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌ను జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశతో కలిసి శుక్ర వారం ఆయన సందర్శించి వైద్య సేవలను తెలుసుకున్నారు. సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులు, మునగ ఉత్పత్తులపై ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా ఆరోగ్యకరమైన జీవితాన్ని సొంతం చేసుకునేలా చూడాలని వైద్యులకు సూచించారు. జిల్లాలో హరిత విస్తీర్ణాన్ని 33 శాతానికి చేర్చేందుకు గ్రామాలవారీగా తీసుకుంటున్న చర్యలను కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. కేతనకొండ అంగన్వాడీ కేంద్రాన్ని, మూలపాడు జడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించారు. కొండపల్లి బొమ్మల కళాకారులతో మాట్లాడారు. పర్యటన అనంతరం ఇబ్రహీంపట్నం ఎంపీడీవో కార్యాలయంలో అశోక్‌బాబు మీడియాతో మాట్లాడారు. 2023 నుంచి ఆ కాంక్షిత బ్లాక్ కార్యక్రమం (ఏబీపీ) అమలవుతోందన్నారు. ఎన్టీఆర్ జిల్లాలో ఇబ్రహీంపట్నం, పెనుగంచిప్రోలు బ్లాక్‌లు, మండలాలు ఉన్నాయన్నారు. తొలి విడతగా సంపూర్ణతా అభియాన్‌ను విజయవంతంగా రెండు మండలాల్లో అమలు చేశారన్నారు. ఆర్డీవో కావూరి చైతన్య, డీఈవో యూవి సుబ్బారావు, డీఎం అండ్‌హెచ్‌వో ఎం.సుహాసిని, రుక్సానా సుల్తానా బేగం, పి.శ్రీనివాస్, ఎంపీడీవో శకుంతల, తహసీల్దార్ వై.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

జి.కొండూరు మండలం చెవుటూరులోని ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను జీఐఎస్‌టీ చైర్‌పర్సన్ ఆండ్రే హాఫ్‌మాన్, రోజాలీ హాఫ్‌మాన్, పవన్ సుఖ్దేవ్, సత్య ఎస్.త్రిపాఠి బృందం గురువారం సందర్శించారు. ప్రపంచ వ్యాప్తంగా సుస్థిరమైన ఆర్థిక వ్యవస్థ కోసం కృషి చేస్తున్న ఈ ఉన్నత స్థాయి బృందం ఏపీసీఎన్‌ఎఫ్ అమలు విధానం, ఫలితాలు, గ్రామీణ జీవనోపాధులపై ప్రకృతి వ్యవసాయ ప్రభావాన్ని పరిశీలన చేసింది. రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ టి.విజయ్‌కుమార్ స్వాగతం పలికి ప్రకృతి వ్యవసాయంలో తొమ్మిది సార్వత్రిక సూత్రాలను వివరించారు. పంచాయతీ కార్యదర్శి వై.బసవలింగేశ్వరరావు ఆధ్వర్యంలో బృందానికి కొండపల్లి బొమ్మను బహూకరించి సత్కరించారు. జేడీఏ విజయకుమారి, చంద్రశేఖర్, విశ్వేశ్వరరావు, జిల్లా వ్యవసాయాధికారులు, రైతులు పాల్గొన్నారు.



అంగన్వాడీ పిల్లలతో అశోక్‌బాబు, కలెక్టర్‌జి.లక్ష్మీశ, బృందాన్ని సత్కరిస్తున్న కార్యదర్శి బసవలింగేశ్వరరావు

బీడీఎస్ సీట్లకు రెండో దశ కౌన్సెలింగ్

● 276 సీట్ల భర్తీకి నోటిఫికేషన్

అమరావతి, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): బీడీఎస్ కోర్సుల్లో మేనేజ్‌మెంట్ కోటా సీట్లకు సంబంధించి ఫేజ్-2 కౌన్సెలింగ్ నోటిఫికేషన్‌ను ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీ విడుదల చేసింది. ఈ మేరకు హెల్త్ వర్సిటీ రిజిస్ట్రార్ శుక్రవారం నోటిఫికేషన్ జారీ చేశారు. నీట్‌లో అర్హత కలిగిన అభ్యర్థులు శుక్రవారం సాయంత్రం 6 గం టల నుంచి 27వ తేదీ మధ్యాహ్నం 11.30 గంటల వరకూ వెబ్ ఆప్షన్ ఎంపిక చేసుకునే అవకాశం కల్పించింది. బీడీఎస్‌లో బీ కేటగిరి మేనేజ్‌మెంట్ కోటా ఫీజు రూ.4.40 లక్షలు, ఎన్నారై కోటా ఫీజు రూ.13.20 లక్షలుగా ప్రభు త్వం నిర్ధారించింది. రాష్ట్రంలోని 14 ప్రైవేటు డెంటల్ కాలేజీల్లో బీ కేటగిరి విభాగంలో 159 సీట్లు, ఎన్‌ఆర్‌ఐ కోటా విభాగంలో 76 బీడీఎస్ సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఇవి కాకుండా మైనార్టీ కాలేజీలో 26 బీ కేటగిరి, 15 ఎన్‌ఆర్‌ఐ కోటా సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఫేజ్-11 లో బీ, ఎన్‌ఆర్‌ఐ కోటా కలిపి 276 సీట్లను హెల్త్ వర్సిటీ భర్తీ చేయనుంది.

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూ.లలో)



బ్రాయిలర్ బర్డ్	135, 144, 155
చికెన్ విత్ స్కిన్	260
చికెన్ స్కిన్‌లెస్	270

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ. 560

కర్నూలు బస్సు ప్రమాదం బాధాకరం : ఎమ్మెల్యే వర్ల

పామర్రు, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): కర్నూలు జిల్లాలో జరిగిన బస్సు ప్రమాదం అత్యంత బాధాకరమని ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా అన్నారు. బస్సు ప్రమాద ఘటనపై ఆయన శుక్రవారం విలేకర్లతో మాట్లాడుతూ, బస్సు ప్రమాదంలో 22 మందికి పైగా ప్రాణాలు కోల్పోవడం తనను కలిచి వేసిందన్నారు. బాధిత కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం అవసరమైన పటిష్ఠ చర్యలు తీసుకుంటుందన్నారు. బస్సు ప్రమాద మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు. ఆయన వెంట పలువురు దేశం నేతలు ఉన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న కంప్యూటర్ విభాగాధిపతి వెంకటరత్నం

ఘనంగా వీకేఆర్ ఫెస్ట్-2025

» ఫెస్ట్‌కు అనూహ్య స్పందన

గుడివాడ, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : స్థానిక వీకేఆర్, వీఎన్‌బీ అండ్ ఏజీకే ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న వీకేఆర్ ఫెస్ట్-2025కు అనూహ్య స్పందన లభించింది. శుక్రవారం రెండోరోజు బ్రేక్ ది క్వెరీ, క్రాక్ ది కోడ్, కిక్ ఆఫ్, అడిద మేమ్, ఎలిమెంట్ హట్ పోటీలను నిర్వహించారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఈవెంట్స్‌లో పలు ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. పోటీల అనంతరం విద్యార్థులు ఫ్యాషన్ షో, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఫెస్ట్ ముగింపులో కంప్యూటర్స్ విభాగాధిపతి గంజి వెంకటరత్నం నిర్వహించిన 'కౌన్ బనేగా స్మార్ట్‌ఫోన్‌పతి ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఫెస్ట్‌లో పాల్గొన్న విద్యార్థులకు నగదు పురస్కారాలు, జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలను అకడమిక్ డైరెక్టర్ బి.కళ్యాణ్‌కుమార్, ప్రిన్సిపాల్ డా.ఎస్.హెచ్.వి ప్రసాదరావులు అందజేశారు. ఫెస్ట్ నిర్వహణలో సహకరించిన కళాశాల యాజమాన్యానికి కన్వీనర్ జి.హనుమచంద్ర, సమన్వయకర్త కొల్లిపర దుర్గాప్రసాద్‌లు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్లు వేశారు.. మార్జిన్లు మరిచారు!

» సిమెంటు రోడ్లకు మార్జిన్‌లు లేక ప్రజల ఇక్కట్లు
» పలు గ్రామాల్లో 30 సిమెంట్ రోడ్లకు మార్జిన్ వేయని కాంట్రాక్టర్లు
» ఎదురుగా ఆటో వస్తే బైక్ తప్పుకోవాలంటే గగనమే

(తోట్లవల్లూరు, ఆంధ్రజ్యోతి)

సిమెంటు రోడ్లు నిర్మిం చారని ప్రజలు సంతోషించలేని పరిస్థితి నెలకొంది. సిమెంటు రోడ్లకు మార్జిన్‌లు పోయకుండా వదిలేయటంతో రెండు వాహనాలు తప్పుకునే పరిస్థితి లేకుండా ఉందని ప్రజలు వాపోతున్నారు. గతంలో గ్రావెల్ రోడ్లపై చక్కగా రెండు వాహనాలు తప్పుకునే వీలుండేది. సిమెంటు రోడ్డు నిర్మించాక ఒక్క ఆటో ఎదురొస్తో బైక్ కూడా తప్పుకోలేక ప్రమాదాలకు గురికావలసి వస్తోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ఏడాది కాలంలో మండలంలో వివిధ గ్రామాల్లో 30 సిమెంటు రోడ్ల నిర్మాణం జరిగింది. ఈ 30 సిమెంటు రోడ్లకు మార్జిన్‌లను వేయకుండా వదిలేశారు. రోడ్డు నిర్మాణంతో పాటు మార్జిన్ కూడా గ్రావెల్‌తో వెంటనే వేయాలని అంచాల్లోనే రూపొందిస్తారు. అయినప్పటికీ కాంట్రాక్టర్లు ఏడాది కాలంగా సిమెంటు రోడ్లకు మార్జిన్‌లు పోయకుండా సరిపెట్టారని విమర్శలు వస్తున్నాయి. అధికారులు కూడా మార్జిన్‌లు పోయించటంలో విఫలం చెందుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.



తోట్లవల్లూరు శివారు కలాసమూలపల్లి వద్ద మార్జిన్ లేని సిమెంటురోడ్డు



బొడ్డపాడులో మార్జిన్ పోయకుండా వదిలేసిన సీసీరోడ్డు

బిల్లులు రాక మార్జిన్‌లు పోయలేదు : ఏఈ

తోట్లవల్లూరు మండలంలో 30 సిమెంటు రోడ్లు నిర్మించామని, ఈ రోడ్లకు రూ.2 కోట్ల వరకు బిల్లులు రావలసి ఉందని, బిల్లులు రాక కాంట్రాక్టర్లు మార్జిన్‌లు పోయలేదని మండల పంచాయితీరాజ్ ఏఈ శరాబందిరాజు తెలిపారు.



మాట్లాడుతున్న తహసీల్దార్ శ్రీను నాయక్

ధాన్యం రవాణాకు వినియోగించే వాహనాల రిజిస్ట్రేషన్ పూర్తిచేయాలి

పెదపారుపూడి, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): సార్వా (ఖరీఫ్)ధాన్యం రవాణాకు వినియోగించే వాహనాల రిజిస్ట్రేషన్ త్వరితగతిన పూర్తిచేయడంతో పాటు వాటికి జీపీఎస్‌ను తప్పనిసరిగా అమర్చాలని తహసీల్దార్ శ్రీనునాయక్ అన్నారు. శుక్రవారం పెదపారుపూడి తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీను నాయక్ రవాణ శాఖ అధికారులతో కలిసి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ వాహనాల నమోదు, జీపీఎస్ అనుసంధాన ప్రక్రియపై కస్టోడియన్ అధికారుల(వీఆర్వోలు)కు దిశా-నిర్దేశం చేశారు. రైతుసేవాకేంద్రాల నుంచి మిల్లులకు ధాన్యం తరలించే ప్రతి వాహనానికి రూ.3,068లు చెల్లించి జీపీఎస్‌ను బిగించుకోవాలన్నారు. ఈప్రక్రియపై రైతులు, మిల్లర్లు, ప్రైవేట్ ట్రాన్స్‌పోర్టర్లకు అవగాహన కల్పించాలన్నారు.

ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి

» మున్సిపల్ కమిషనర్ మనోహర్

గుడివాడ, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : భారీ వర్షాల దృష్ట్యా గుడివాడ పట్టణ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తక్షణ సహాయ చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ సింహాద్రి మనోహర్ మునిసిపల్ సిబ్బందికి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని పలు వార్డుల్లో ఆయన పర్యటించారు. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆదేశాలతో ఇబ్బందులు ఎదురైతే మున్సిపల్ అధికారులు అందుబాటులో ఉంటారని, కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసి, తక్షణమే చర్యలు తీసుకునే విధంగా సిబ్బందికి విధులు కేటాయించడం జరిగిందన్నారు. శానిటరీ ఇన్స్‌పెక్టర్లు, ఇంజినీర్లు, సచివాలయ సిబ్బంది క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వర్షపునీరు నిల్వ ఉండకుండా పారిశుధ్య కార్మికులతో, మోటార్లతో తొలగించడం జరుగుతుందన్నారు. డ్రెయిన్‌లో నీటి పారుదలకు ఆటంకం లేకుండా చూడాలని, కల్వర్టులను శుభ్రపరచాలని సూచించారు. ఆయన వెంట సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



వార్డుల్లో పర్యటిస్తున్న కమిషనర్ మనోహర్

విద్యుత్ సమస్యలపై నిలదీత

» మండల సమావేశంలో అధికారుల తీరుపై సభ్యుల ఆగ్రహం

కూచిపూడి, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో విద్యుత్ సమస్యలు పరిష్కారం కావటం లేదని మొవ్వ మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో అధికారులను సభ్యులు నిలదీశారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శుక్రవారం ఎంపీపీ కొండేటి ఇందిర అధ్యక్షతన జరిగింది. చినముత్తేవి గ్రామం లో విద్యుత్ వైర్లపై వృక్షం ఒరిగిపోయి వేలాడుతుందని, దీనివల్ల తరచూ విద్యుత్‌కు అంతరాయం కలుగుతుందని, ప్రమాదం జరిగే అవకాశం ఉందని అధికారులకు తెలిపినా పట్టించుకోవడంలేదని ఎంపీటీసీ సభ్యురాలు గారపాటి భాగ్యలక్ష్మి విద్యుత్ అధికారులను నిలదీశారు. అలాగే మొవ్వలో విరిగిపోయి ఒరిగిపోయిన విద్యుత్ స్తంభాలు పునరుద్ధరించాలని, విద్యుత్ వైర్లు చేతి కందేంత ఎత్తులో వేలాడుతున్నాయని పరిష్కరించాలని కోరారు. మంత్రిపాలెం లో విద్యుత్ సమస్యలు పరిష్కారం కావటం లేదని, అలాగే రోడ్లకిరువైపులా జంగిల్ క్లియరెన్స్ చేయటంతోపాటు శానిటేషన్ పనులు నిర్వహించాలని ఎంపీటీసీ సభ్యురాలు కాకుమాను శ్రీలక్ష్మి సభ దృష్టికి తీసుకొచ్చారు. ఎంపీపీ ఇందిర మాట్లాడుతూ అధికారులు సమన్వయంతో పని చేసి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుహాసిని, మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు అప్పికట్ల ఇమ్మానియేలు, తాతా నారాయణరావు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ కొండేటి ఇందిర



రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా 'లింగమనేని' ప్రమాణ స్వీకారం



హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న రామలింగేశ్వరరావు

కూచిపూడి, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా మొవ్వ మండలం పెదముత్తేవి గ్రామానికి చెందిన లింగమనేని రామలింగేశ్వరరావు శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. విజయవాడ ఆటోనగర్ నిర్మాణ్ భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ఈయనతోపాటు డైరెక్టర్లుగా బొర్రెడ్డి జగన్నాథరెడ్డి, కృష్ణయ్య, ముత్యాల ప్రియ సౌజన్యలతో స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్ ప్రమాణస్వీకారం చేయించారు. ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించే విధంగా సభ్యులు కృషి చేయాలని తెలిపారు. జనసేన పామర్రు నియోజకవర్గ ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్, కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఆదాయాన్ని భద్రపరుస్తున్న దేవస్థాన సిబ్బంది

కొండాలమ్మ హుండీ ఆదాయం రూ.18.66 లక్షలు

గుడ్లవల్లేరు, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని వేమవరం కొండాలమ్మ దేవస్థానంలో నిర్వహించిన హుండీ లెక్కింపు ద్వారా రూ.18,66,590/-లు ఆదాయం సమకూరినట్లు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు తెలిపారు. శుక్రవారం దేవస్థానంలో భోగిరెడ్డిపల్లి గ్రూపు కార్యనిర్వహణాధికారి అరుణ పర్యవేక్షణలో దేవస్థాన ఛైర్మన్ ఈడే మోహన్, వడ్లమన్నాడు ఇండియన్ బ్యాంకు సిబ్బంది ఆధ్వర్యంలో హుండీ ఆదాయ లెక్కింపు నిర్వహించారు. మొత్తం 39 రోజులకు రూ.18,66,590 ఆదాయం సమకూరిందని ఈ.వో కొండలరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన సిబ్బంది, మచిలీపట్నం, హనుమాన్ జంక్షన్, రేపల్లి, ఉయ్యూరు సేవాసమితి సభ్యులు, వేమవరం గ్రామస్తులు, దేవస్థాన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ స్టేడియంలో మెగా వైద్యశిబిరం రేపు

గుడివాడ, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు రమేష్ ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ పోతినేని రమేష్‌బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 29వ తేదీ ప్రపంచ స్ట్రోక్ దినోత్సవం సందర్భంగా ప్రజల్లో హార్ట్, బ్రెయిన్ స్ట్రోక్‌లపై రమేష్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, దీనిలో భాగంగా స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో ఈ నెల 26న గుడివాడ వాకర్స్ అసోసియేషన్ సహకారంతో వాక్‌థాన్, సీపీఆర్ శిక్షణ, ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. వైద్యశిబిరాన్ని ప్రజలు వినియోగించుకోవాలని రమేష్ కోరారు.

చికిత్స పొందుతూ వృద్ధుడి మృతి

గుడివాడ, అక్టోబరు 24(ఆంధ్రజ్యోతి) : ఇంట్లో ఈ నెల 20న ఉరివేసుకున్న వృద్ధుడు మృతి చెందాడు. వన్‌టౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. స్థానిక నాగవరప్పాడుకు చెందిన బంటుమూరి సత్యనారాయణ (68) ఈ నెల 20వ తేదీన ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్యకు ప్రయత్నించాడు. గమనించిన కుటుంబసభ్యులు హుటాహుటీన సత్యనారాయణను స్థానిక ఏరియా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఆయన కుమారుడు నాగబాబు పేర్కొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వన్‌టౌన్ ఎస్.ఐ పి.గౌతమ్‌కుమార్ తెలిపారు.

గుడివాడ బాలోత్సవం వాయిదా

» అధ్యక్షుడు సనకా

గుడివాడ, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : విశ్వభారతి పాఠశాలలో ఈ నెల 25, 26 తేదీల్లో నిర్వహించే గుడివాడ బాలోత్సవాన్ని వాయిదా వేస్తున్నట్లు బాలోత్సవం నిర్వహణ కమిటీ అధ్యక్షుడు సనకా సుబ్బారావు తెలిపారు. శుక్రవారం స్థానిక కామ్రేడ్ సుందరయ్యభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వర్షాల ప్రభావంతో అనివార్యంగా బాలోత్సవాన్ని వాయిదా వేస్తున్నామన్నారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, విద్యాసంస్థలు గమనించాలన్నారు. కమిటీ సభ్యులతో చర్చించి తదుపరి తేదీలను ప్రకటిస్తామని సనకా పేర్కొన్నారు. ఈ సమావేశంలో బాలోత్సవ కమిటీ సభ్యులు ఎస్.సమరం, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

డివిజన్‌లో భారీ వర్షపాతం నమోదు

గుడివాడ, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : గుడివాడ డివిజన్‌లో శుక్రవారం భారీ వర్షపాతం నమోదైంది. బాలపుపాడు మండలంలో 34.6 మి.మీలు, గన్నవరం మండలంలో 30.4 మి.మీలు, ఉంగుటూరు మండలంలో 44.4 మి.మీలు, నందివాడ మండలంలో 37.4 మి.మీలు, గుడివాడలో 50.0 మి.మీలు, పెదపారుపూడి మండలంలో 42.6 మి.మీలు, గుడ్లవల్లేరు మండలంలో 55.6 మి.మీలుగా వర్షపాతం నమోదైంది.

చట్టసభల్లో ఓబీసీ మహిళలకు సబ్ కోటాను కేటాయించాలి

గుడివాడ, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర ప్రభుత్వం ఓబీసీ మహిళలకు చట్టసభల్లో సబ్ కోటానిస్తూ మహిళ రిజర్వేషన్ చట్టంలో సమాన హక్కును కల్పించిన తరువాతే రిజర్వేషన్ల అమలు జరపాలని బీసీ చైతన్య సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావులకొల్లు వెంకట మల్లేశ్వరరావు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ అనాదిగా దేశంలో ఆధిపత్య పెత్తందారి సమాజంలో ఓబీసీలు మొత్తం సామాజిక అణచివేతకు, ఆర్థిక దాడికి గురై అన్ని రంగాల్లో వెనుకబడ్డారన్నారు.

అష్టలక్ష్మి ఆలయంలో ప్రత్యేక పూజలు

గుడివాడ రూరల్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): గుడివాడ రూరల్ మండలం చినఎరుకపాడు అష్టలక్ష్మి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. కార్తీకమాసం సందర్భంగా వందలాది మంది మహిళలు పూజల్లో పాల్గొన్నారు. ఆలయ ట్రస్టీ చైర్మన్ బొప్పూడి సుబ్రహ్మణ్యేశ్వరరావు, ట్రస్టీ సభ్యులు, భక్తులు, అర్చకుల మధ్య అష్టలక్ష్మి అమ్మవారికి ఘనంగా పూజలు చేశారు.

వ్యవసాయ, యంత్ర పరికరాల పరిశీలన

పమిడిముక్కల, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): తాడంకి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఒకేషనల్ కోర్సుల అభ్యసనలో భాగంగా శుక్రవారం వ్యవసాయ, యంత్రపరికరాల పరిశీలించారు. 7, 9 తరగతుల విద్యార్థులు 90మంది పారిశ్రామిక సందర్శనలో పాల్గొన్నారు. ఆకునూరులో శ్రీరామ్ ఫామ్ ఇండస్ట్రీని సందర్శించి వ్యవసాయ విభాగానికి సంబంధించి వ్యవసాయ పనిముట్లు, యంత్రాల విడిభాగాలను పరిశీలించారు. ఆటోమోటివ్ విభాగంలో మిషనరీ, మెకానికల్ టూల్స్ పరిశీలించారు. సంస్థ సీఆర్ఎం కె.గోపీనాథ్ విద్యార్థులకు అవగాహన కల్పించి వారి సందేహాలు నివృత్తి చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వైఎస్ఎన్ ప్రసాద్, ఒకేషనల్ ఇనస్ట్రక్టర్లు సీహెచ్ వెంకన్నబాబు, కె.ఈశ్వరి హిత, ఫస్ట్ అసిస్టెంట్ రవికుమార్, రాజ్యలక్ష్మి, స్టాఫ్ సెక్రటరీ హుస్సేన్ పాల్గొన్నారు.



ఒకేషనల్ కోర్సుల అభ్యసనలో తాడంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు

అనాథ మృతదేహానికి అంత్యక్రియలు

గుడివాడ, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : స్థానిక సత్యనారాయణపురంలో గత కొన్నేళ్లుగా రిక్షా తొక్కుతూ జీవనం సాగిస్తున్న చిరంజీవి అనే వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బీజేపీ టూటౌన్ అధ్యక్షులు మాచర్ల రామకృష్ణ (ఆర్‌కె) శుక్రవారం అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రిక్షా తొక్కుతూ జీవిస్తున్న చిరంజీవి అనారోగ్యంతో మృతి చెందిన విషయం పోలీసులు తమకు తెలపడంతో ఆర్‌కె వారియర్స్ ఆధ్వర్యంలో అంత్యక్రియలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాదె చరణ్, లంకా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

గుడివాడ రైల్వేస్టేషన్‌లో అమృత్ సంవాదన

గుడివాడ, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : అమృత్ భారత్ పథకంలో భాగంగా గుడివాడ రైల్వేస్టేషన్ అభివృద్ధి కోసం అమృత్ సంవాదన కార్యక్రమాన్ని శుక్రవారం స్థానిక రైల్వేస్టేషన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏ.సి.డి.ఐ ప్రసాద్, అబ్దుల్ నాజర్‌లు పాల్గొని స్టేషన్ అభివృద్ధికి ప్రయాణికుల సూచనలు, సలహాలు, సూచనలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ అభివృద్ధి కమిటీ సభ్యులు యర్రపోతు అర్జున్, స్టేషన్ సీసీఐ మధు, స్టేషన్ మాస్టర్ రమేష్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

లింగవరంలో భూసార పరీక్షపై అవగాహన

గుడివాడ రూరల్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): రైతులు వరి పైరుపై తెగుళ్ల ఆశించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయశాఖ జిల్లా వనరుల కేంద్రం డీటీసీ కె.జ్యోతి రమణ అన్నారు. శుక్రవారం లింగవరంలో భూసార పరీక్షా పత్రాల అవగాహన కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ, ఎంటీయూ 1318 వరి రకానికి వర్షాభావ పరిస్థితుల్లో మానిపండు తెగులు సోకే అవకాశం ఉందని, ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతీ రైతు వరిలో ఆశించే చీడపీడల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. గుడివాడ ఏడీఏ సూరపనేని కవిత మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు కేంద్రాలను త్వరలోనే ఏర్పాటు చేయటం జరుగుతుందని తెలిపారు. ప్రతీ రైతు తక్కువగా నీరు ఉంచుకోవటం ద్వారా తెగుళ్ల ఎక్కువగా రావని తెలిపారు. దోమ తదితర తెగుళ్ల వ్యాపించకుండా కొంత నివారించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌సీ ఏడీఏ కె.శ్రీనివాసరావు, ఏవో పద్మలత, గుడివాడ మండల వ్యవసాయాధికారి బోలెం అనంతలక్ష్మీ, రైతులు పాల్గొన్నారు.



వర్షాలకు రహదారులు జలమయం



మంటాడలో భారీ వర్షాలకు జలమయమైన అంతర్గత రోడ్లు

(పమిడిముక్కల, ఆంధ్రజ్యోతి)

రెండు రోజులగా కురుస్తున్న వర్షాలకు మండల పరిధి గ్రామాల్లో పల్లపు ప్రాంతాలు, రోడ్లు జలమయమయ్యాయి. ఎడతెరపిలేకుండా కురిసిన వర్షాలతో పలుచోట్ల పొలాల్లో వరిపైరు నేల వాలింది. గ్రామాల్లోని అంతర్గత రోడ్లతో పాటు ప్రధాన రోడ్లు సైతం నీరు నిలిచి చెరువుల్లా తయారయ్యాయి. మంటాడ సెంటర్ సమీపాన ఉయ్యూరు వెళ్లే ఆర్‌అండ్‌బీ రోడ్డులో వర్షపునీరు పోయే మార్గంలేక నిలిచిపోవడంతో రోడ్డులో గుంతలు ఏర్పడ్డాయి. గ్రామంలో అంతర్గత రోడ్లకు డ్రెయినేజీ సౌకర్యం లేక నీరు నిలిచి స్థానికులు ఇబ్బంది పడుతున్నారు.

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కోసం సంప్రదించాల్సిన నెంబర్లు

✆ 99854 09737, 99854 11610

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావాల్సిన వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు

✆ సర్క్యులేషన్ మేనేజర్ 9985411604,

డీజీఎం : 9885821929, బీఎం : 99854 11234

ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

GOLD FINANCE

» బంగారం కొనబడును, బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు తీసుకుంటాం. (స్పాట్ క్యాష్) సంప్ర : 88024 89999

AJB-235849

BUILDING FOR SALE COMMERCIAL

» విజయవాడ వెటర్నరీ కాలనీ సర్వీసు రోడ్డులో బేకర్స్ ఇన్ దగ్గర 3 అంతస్థుల (291 గజాలు) కమర్షియల్ బిల్డింగ్ అమ్మకానికి కలదు. సంప్ర. 80087 92222

AJB-293

EDUCATION

» ఆంధ్రా, నాగార్జున యూనివర్శిటీల ద్వారా Degree, P.G, MBA, MCA, డైరెక్ట్ 10th ఒకే సం.లో ఇంటర్, భవ్య అకాడమి (Since : 2001) ✆ 99486 65678

AJB -115

PLOT FOR SALE

» విజయవాడ న్యూలాంచింగ్ ఓపెన్ ప్లాట్స్ & విల్లాస్. గన్నవరం to పురుషోత్తపట్నం 100 అ. రోడ్ HCL, మేథ, ఎయిర్‌పోర్ట్ 2 KM రాంకీ టవర్స్ ఎదురుగా 10 ఎకరాల CRDA, RERA 50% బ్యాంక్‌లోన్. గజం 21,500/- Hyma Prasad సెల్:99596 45468

AJB-314

DISTANCE EDUCATION

» శ్రీనివాస డిస్టెన్స్ ఎడ్యుకేషన్: 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్శిటీ ద్వారా BA, B.Com, B.Sc., M.Com, MBA, MCA. ✆ 99493 08940

AJB-235780

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

FLATS FOR SALE

★ Posh - 3BHK ఫ్లోరుకి - ఒకటి ఫుల్లీ ఫర్నిష్డ్ పటమటలంక 1700sft 70గ' GST లేదు. 95L. Ph: 9848419818

AJH-3208

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం

GST 5%

REAL ESTATE | SITUATION VACANT | TO LET | AUTOMOTIVE | COMPUTERS | HEALTH CARE | EDUCATION | ENTERTAINMENT

రూ. 220/- కలర్ 30% EXTRA

మచిలీపట్నం : 99854 11610, గుడివాడ : 99854 09737, చల్లపల్లి : 99854 11331, మైలవరం : 99854 00421, నందిగామ : 99854 11620, నూజివీడు : 99854 02464 తిరువూరు : 99854 09207, ఉయ్యూరు, పామర్రు : 99854 09737



ఆంధ్రజ్యోతి

ఆంధ్రజ్యోతి బిల్డింగ్స్, సర్వే నెం. 70/1 & 2, వెదురుపావులూరు, ముస్తాబాద, గన్నవరం మండలం, కృష్ణాజిల్లా.

అందిస్తోంది

25% డిస్కౌంట్ సిటీ / జిల్లా ప్రకటనలకు

15% డిస్కౌంట్ జోన్ ప్రకటనలకు

మచిలీపట్నం, పెడన : 99854 11610, చల్లపల్లి : 99854 11331, గుడివాడ : 99854 09737, ఉయ్యూరు, పామర్రు : 99854 09737

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్ బర్డ్	135, 144, 155
చికెన్ విత్ స్కిన్	260
చికెన్ స్కిన్‌లెస్	270

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ. 560

ఎమ్మెల్యే బాలకృష్ణపై జగన్ వ్యాఖ్యలు దారుణం

● ఎన్టీఆర్, బాలకృష్ణ అభిమాన సంఘాలు

మచిలీపట్నం టౌన్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : హిందూపురం అసెంబ్లీ ఎమ్మెల్యే బాలకృష్ణ అసెంబ్లీకి తాగివచ్చాడంటూ మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడం దారుణమని అఖిలభారత ఎన్టీఆర్ అభిమాన సంఘం ఉపాధ్యక్షుడు వి.సాంబశివరావు, రాష్ట్ర అధ్యక్షుడు ఎం.సోమేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఎన్టీఆర్, బాలకృష్ణ అభిమాన సంఘాల నాయకులు మీడియాతో మాట్లాడారు. గత వైసీపీ పాలనలో అసెంబ్లీ సమావేశాల్లో టీడీపీ నాయకులపై ఎలా దుర్భాషలాడారో అందరికీ తెలుసన్నారు. ప్రజలు 11 సీట్లకే పరిమితం చేయడంతో మతి చలించి ఇష్టానుసారంగా జగన్ మాట్లాడుతున్నారని అన్నారు.



ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూరగడ్డ వేదవ్యాస్ సమక్షంలో పెడన ఏఎంసీ చైర్‌పర్సన్‌గా ప్రమాణస్వీకారం చేస్తున్న భీముని అనంతలక్ష్మి

ఏఎంసీ పాలకమండలి ప్రమాణస్వీకారం

పెడన, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): పెడన వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకమండలి ప్రమాణ స్వీకారం శుక్రవారం సాయంత్రం ఏఎంసీ సమావేశపు హాలులో వైభవంగా జరిగింది. చైర్‌పర్సన్‌గా భీముని అనంతలక్ష్మి, వైస్‌చైర్మన్‌గా పామర్తి వీరవెంకటేశ్వరరావు, డైరెక్టర్లుగా సిరివెళ్ల వెంకటేశ్వరమ్మ, అల్లూరి సునీత, పుప్పాల భద్రయ్య, శాయన సోమయ్య, తమ్మా బీమయ్య, మహమ్మద్ కలీలుల్లా బాషా, ఈడపలపాటి వెంకటలక్ష్మి, గరికముక్కు నాగమణి, తుమ్మా సుబ్బారావు, నారగాని భవాని, కనపర్తి అంజలీదేవి, గంధం వేణుబాబు, ముద్దినేని కోటేశ్వరరావులు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూరగడ్డ వేదవ్యాస్, నాయకులు యక్కల శ్యామలయ్య, అబ్దుల్ ఖయూం, వహబ్‌ఖాన్, కమ్మగంటి బాబు, పోతన స్వామి, బొర్రా కాశీ, జనసేన నాయకులు పంచకర్ల సురేష్, మట్టా శివపావని, ఊచా వెంకయ్య, తలుపుల కృష్ణ, బీజేపీ నాయకులు పుప్పాల రాము, మామిడి లక్ష్మీనారాయణ గుప్తా పాల్గొన్నారు.

పీఏసీఎస్ చైర్మన్‌కు నియామకపత్రాలు అందజేత

పెడన: పట్టణ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం త్రిసభ్య కమిటీ చైర్మన్‌గా యర్రపోతు నాగేశ్వరరావు, సభ్యులుగా కూనపరెడ్డి రంగయ్యనాయుడు, బూసం డోలాంబలను నియమస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నియామకపత్రాలను యర్రపోతు నాగేశ్వరరావుకు ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ శుక్రవారం అందజేశారు.

పవర్ లిఫ్టర్‌కు అభినందన

పెడన, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): కర్నాటక పవర్ లిఫ్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బెంగళూరులో నిర్వహించిన జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో 3 బంగారు పతకాలు, 1 వెండి పతకం సాధించిన పట్టణానికి చెందిన వరదా భీమేశ్వరరావును ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ శుక్రవారం తన కార్యాలయంలో అభినందించి సత్కరించారు. 65 ఏళ్ల వయసులో భీమేశ్వరరావు జాతీయ స్థాయి పోటీలలో పాల్గొని పతకాలు గెలుచుకోవడం రాష్ట్రానికే కాక పెడన పట్టణానికీ గర్వకారణమన్నారు. టీడీపీ పట్టణ అధ్యక్షుడు యక్కల శ్యామలయ్య, నాయకులు తమ్మా బీమయ్య, కమ్మగంటి బాబు, భట్టు శంకరరావు, ఖుర్షీద్ బేగం, కలీలుల్లా బాషా పాల్గొన్నారు.

వసతిగృహాలు బాధ్యతగా నిర్వహించాలి

● అధికారులకు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆదేశం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

అవనిగడ్డ, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): వసతిగృహాలను బాధ్యతగా నిర్వహించాలని అధికారులను ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆదేశించారు. శుక్రవారం ఎమ్మెల్యే కార్యాలయంలో నియోజకవర్గ బీసీ సంక్షేమ వసతిగృహ అధికారుల సలహా సంఘం సమావేశం నిర్వహించారు. ఆరు మండలాల్లోని బీసీ వసతి గృహాల్లో మౌలిక సౌకర్యాలు, పరిస్థితులపై ఎమ్మెల్యే సమీక్షించారు. జరుగుతున్న పనులు వేగంగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. డార్మెటరీలు, వంట గదుల్లో టైల్స్ వేసే పనులు సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. భారీ వర్షాలు కురుస్తున్నందున వసతిగృహాల్లోకి నీరు చేరకుండా డ్రెయినేజీలు పూడికతీయించాలని ఎంపీడీవోలకు సూచించారు. వసతిగృహాల్లో పిల్లలను అధికారులు తమ సొంత బిడ్డల్లాగా చూసుకోవాలని, వారి వ్యక్తిగత భద్రత, ఆరోగ్య సంరక్షణపై శ్రద్ధ వహించాలని సూచించారు. సమావేశంలో ఎంపీపీ తుంగల సుమతి, ఎంపీడీవోలు మరియాదేవి, సుధాప్రవీణ్, వసతిగృహ సంక్షేమాధికారులు పాల్గొన్నారు.

పెదకళ్లేపల్లి రహదారికి తాత్కాలిక మరమ్మతులు



పెదకళ్లేపల్లి నుంచి వెంకటాపురం వరకు రహదారికి మరమ్మతులు చేయిస్తున్న కూటమి నేతలు

మోపిదేవి, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): పెదకళ్లేపల్లి - వెంకటాపురం జిల్లా పరిషత్ రహదారికి ఎట్టకేలకు తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. ఈ నెల 22వ తేదీన గ్రామీణ రహదారులు - ప్రజల అవస్థలు, వెంకటాపురం- పెదకళ్లేపల్లి రహదారి అధ్వానం శీర్షికన ఆంధ్రజ్యోతిలో కథనం ప్రచురితమైంది. కథనానికి స్పందించిన కూటమి నాయకులు పెదకళ్లేపల్లి నుంచి వెంకటాపురం వరకు తాత్కాలిక మరమ్మతులకు శ్రీకారం చుట్టారు. జేసీబీ సహాయంతో రహదారిపై ఉన్న గోతులను చదును చేసి, గోతులలో నిలిచిన వర్షపు నీటిని మళ్లించారు. ప్రయాణానికి వీలుగా రహదారి చదును చేయిస్తామని పెదకళ్లేపల్లి కూటమి నాయకులు తెలిపారు.

స్నానఘాట్ల వద్ద ఇసుక మేటలు తొలగింపు

మోపిదేవి, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన పెదకళ్లేపల్లిలోని స్నానఘాట్ల వద్ద కార్తీక మాసం సందర్భంగా ఇసుక మేటలు తొలగింపు పనులను శుక్రవారం ప్రారంభించారు. ఇటీవల సంభవించిన కృష్ణానది వరదల సమయంలో భారీగా ఇసుక మేటలు ఏర్పడ్డాయి. కార్తీక మాసంలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించేందుకు వీలుగా ఆర్‌సీ శాఖ ఆధ్వర్యంలో బీటలు తొలగిస్తున్నట్లు ఏఈ హరీష్ తెలిపారు. సర్పంచ్ అరజా సంధ్యారాణి పనులను పర్యవేక్షించారు.

సీతాయిలంకలో డ్రెయినేజీ పూడికతీత

అవనిగడ్డ, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): వర్షాల నేపథ్యంలో ముంపు సమస్య రాకుండా అధికారులు డ్రెయినేజీలు పూడిక తీయించారు. శుక్రవారం ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సూచనలతో సీతాయిలంకలోని ప్రభుత్వ బీసీ బాలుర వసతిగృహాన్ని ఎంపీపీ తుంగల సుమతి, ఎంపీడీవో మరియాదేవి, పంచాయతీ ఈవో తోట శ్రీనివాసరావు పరిశీలించారు. వసతిగృహం వద్ద డ్రెయినేజీ పూడికతీత పనులను గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చేపట్టారు. బీసీ హాస్టల్, పరిసర ఇళ్లలోకి వర్షపు నీరు చేరకుండా పనులు చేపట్టారు.

కొత్తపేట జనసైనికుల శ్రమదానం

అవనిగడ్డ, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): గ్రామ శివారు కొత్తపేట జనసైనికులు మరోసారి గ్రామం కోసం శ్రమదానం చేశారు. శుక్రవారం గ్రామంలో కురిసిన భారీ వర్షానికి అంతర్గత రహదారులపై నీరు నిలిచిపోయి రాకపోకలకు అసౌకర్యం ఏర్పడింది. దీంతో కొత్తపేట ఎంపీటీసీ సభ్యుడు బొప్పన భాను, గ్రామ జనసైనికులు కలిసి జేసీబీతో కచ్చా డ్రెయినేజీని పూడికతీయించారు. అయినా వర్షపు నీరు తొలగకపోవడంతో డ్రెయినేజీలో దిగి అడ్డంకులు తొలగించి ముంపు నీటిని మళ్లించారు.





అవనిగడ్డ కోర్టు సమీపంలో, తహసీల్దార్ కార్యాలయ సమీపంలో ప్రధాన రహదారిపై భారీగా నిలిచిన వర్షపు నీరు



సుల్తానగరంలో ఫ్లై ఓవర్ అండర్‌పాస్‌లో నిలిచిన వర్షపు నీరు

నీట మునిగిన రహదారులు

అవనిగడ్డ, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు అవనిగడ్డలోని లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. శుక్రవారం తెల్లవారుజాము నుంచి ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలతో ప్రధాన రహదారులపైకి నీరు చేరింది. లంకమ్మమాన్యం, రాజశేఖరపురం, సింహాద్రి కాలనీ, బీసీ కాలనీ, మండలి నగర్‌లలో లోతట్టు ప్రాంతాల్లోకి వర్షపు నీరు వచ్చి చేరింది. తహసీల్దార్ కార్యాలయం సమీపంలో, కోర్టు వద్ద, 9వ వార్డు వద్ద, ప్రధాన రహదారిపై మోకాలిలోతు నీరు నిలిచింది. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వివేకానంద ఆస్పత్రి సమీపంలోని రహదారుల్లో వర్షానికి నిలిచిన నీరు బయటకుపోయే మార్గం లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడారు. వ్యాధులు ప్రబలకుండా పంచాయతీ వారు వెంటనే పారిశుధ్య చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

పొంగిపొర్లిన కాలువలు

మచిలీపట్నం టౌన్: బందరు మండలం సుల్తానగరంలో కాలువలు పొంగిపొర్లాయి. సుల్తానగరం ఫ్లై ఓవర్ కింద ఉన్న సర్వీసు రోడ్డు ముంపునకు గురయింది. శివగంగ డ్రెయిన్‌లో తూటుకాడను ప్రొక్లెయిన్‌తో తొలగించారు. ఫ్లై ఓవర్ సర్వీసు రోడ్డులోని నీటిని మోటార్లతో తొలగిస్తున్నారు. టీడీపీ సీనియర్ నాయకుడు గొర్రెపాటి గోపీచంద్, చిట్టిబొమ్మ వనరాజు, నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.

మూడు పునరావాస కేంద్రాల ఏర్పాటు

కలెక్టర్ బాలాజీ ఆదేశాలతో నియోజకవర్గంలో సముద్రానికి దగ్గరగా ఉండే తాళ్లపాలెం, పెదపట్నంలో తహసీల్దార్ నాగభూషణం పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు. 50వ డివిజన్‌లో ముంపునకు గురయిన ప్రాంతంలో మరో పునరావాస కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. పునరావాస కేంద్రాలకు శుక్రవారం రాత్రికి ఎవరూ చేరలేదు. పునరావాస కేంద్రాలను డీటీ సత్యనారాయణ పర్యవేక్షించి ఏర్పాట్లు చేస్తున్నారు.

ముంపు ప్రాంతాల ప్రజలు పునరావాస కేంద్రాలకు వెళ్లాలి

వర్షం కారణంగా ముంపు బారిన పడిన ప్రాంతాల్లోని ప్రజలు పునరావాస కేంద్రాలకు తరలివెళ్లాలని టౌన్‌హాలు మాజీ అధ్యక్షుడు చిన్నం శివనాగేశ్వరరావు సూచించారు. శుక్రవారం ముంపునకు గురయిన ఆదర్శనగర్, రామానాయుడుపేట తదితర ప్రాంతాల్లో ఆయన విస్తృతంగా పర్యటించారు. ఇళ్ల నుంచి బయటకు రాలేని వారికి ఆహార పొట్లాలు అందజేశారు. ముంపు ప్రాంతాల్లో అధికారులు విస్తృతంగా సహాయ చర్యలు చేపట్టారన్నారు. రోడ్లపై ఉన్న నీటిని మోటర్లతో తోడిస్తున్నామన్నారు.

డ్రెయిన్ పూడికతీత



ఉప్పుకాలువ డ్రెయిన్‌లో పూడిక తీయిస్తున్న డీసీ చైర్మన్ బండ్రెడ్డి మల్లికార్జునరావు, టీడీపీ నేతలు

నాగాయలంక: మండలంలో కురుస్తున్న వర్షాలకు వరి పంట ముంపు బారిన పడకుండా రైతులను ఆదుకుంటామని నాగాయలంక డీసీ చైర్మన్ బండ్రెడ్డి నాగమల్లికార్జునరావు తెలిపారు. ఉప్పు కాలువ డ్రెయిన్ గుర్రపు డెక్కతో ఉండి నీరు ప్రవహించడం లేదని మర్రిపాలెం గ్రామ టీడీపీ అధ్యక్షుడు సనకా సురేష్‌బాబు, కొందరు రైతులు డీసీ చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. శుక్రవారం తలగడదీవి - చోడవరం మధ్య ఉప్పు కాలువ వద్దకు చైర్మన్ జేసీబీ తెప్పించి డ్రెయిన్ సమస్యను పరిష్కరించారు. టీడీపీ మండల అధ్యక్షుడు మెండు లక్ష్మణరావు, మర్రిపాలెం రైతులు పాల్గొన్నారు.

వరి పొలాల్లో సస్యరక్షణ చర్యలు చేపట్టండి

చల్లపల్లి, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో వరిపొలాల్లో రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఏవో కె.మురళీకృష్ణ సూచించారు. మేకావారిపాలెంలో వరిపొలాలను ఏవో పరిశీలించి రైతులతో మాట్లాడారు. సస్యరక్షణ చర్యలపై వారికి సూచనలు అందించారు. మూడు రోజుల్లో 150 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయిందని, పాలుపోసుకునే దశలో పంట ఉందని, చీడపీడల ఉధృతి పెరగకుండా రైతులు పొలం నుంచి నీటిని బయటకు మళ్లించాలని ఆయన సూచించారు. ఎకరాకు 30 కిలోల యూరియా 15 కిలోల పొటాష్ చొప్పున పైపాటుగా వేసుకోవాలని సూచించారు. పొడ తెగులు ఉధృతి గమనిస్తే హెక్సాకోనజోల్ రెండు ఎంఎల్, లేదా ప్రోపికోనజోల్ ఒక ఎంఎల్, అగ్గితెలుగు లక్షణాలు గమనిస్తే ట్రైసైక్లజోల్ 0.6గ్రాము, సుడిదోమ ఉధృతి గమనిస్తే డినోటాఫ్యూరాన్ 0.4 గ్రా లేదా పైమెట్రోజిన్ 0.6 ఎంఎల్ లీటరు నీటిలో కలిపి మొక్క పూర్తిగా తడిచేలా పిచికారీ చేసుకోవాలని వివరించారు. మరింత సమాచారం కోసం రైతుసేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. వీఏఏ శ్రీనివాసరావు, రైతులు పాల్గొన్నారు.

ఏవో క్షేత్రస్థాయి పర్యటన

నాగాయలంక: మండలంలో కురుస్తున్న వర్షాలకు వరి పంటకు ప్రస్తుతానికి ఎలాంటి ముంపు లేదని ఏవో ఎ.సంజీవ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం తన సిబ్బందితో కలిసి రేమాలవారిపాలెం, తలగడదీవి, మర్రిపాలెం గ్రామాల్లో పర్యటించారు. కురుస్తున్న వర్షాలకు డ్రెయిన్లలో నీరు సజావుగా ప్రవహించడంతో వరి పంటకు ముంపు లేదన్నారు. రాబోయే రోజుల్లో భారీ వర్షాలు లేకపోతే వరి పైరుకు ఎలాంటి ఇబ్బంది ఉండదన్నారు. ఉప్పు కాలువ డ్రెయిన్ పనులను ఆయన పరిశీలించారు.

వర్షాలకు తాలు గింజలు ఏర్పడే అవకాశం

ఘంటసాల: వరి ఈనిక దశ నుంచి గింజ పాలు పోసుకునే దశలో ఉందని, ఈ అకాల అధిక వర్షాలకు పంట దెబ్బతిని తాలు గింజలు ఏర్పడే అవకాశం ఉందని కేవీకే సమన్వయకర్త డాక్టర్ డి.సుధారాణి తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు బాలపార్వతీ సమేత జలధీశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలో అకాల వర్షాలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శుక్రవారం రైతులతో చర్చా గోష్టి నిర్వహించారు. మాని పండు తెగులు ఆశించే ఆస్కారం ఉంటుందని, వ్యాప్తి నివారణకు వర్షాలు తగ్గుముఖం పట్టిన తర్వాత ప్రొపికోనజోల్ 200 మిలీ ఎకరానికి చొప్పున పిచికారీ చేసుకోవాలని సుధారాణి సూచించారు. శాస్త్రవేత్తలు డాక్టర్ రేవతి, డాక్టర్ వెంకటలక్ష్మి, బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.

తొలగించని వల కట్లు - నీట మునిగిన వరి నాట్లు



మందపాకల-చింతకోళ్ల రహదారి సమీపంలో నీటమునిగిన వరి నాట్లు



మురుగు కాలువలో తొలగించని వల కట్లు

కోడూరు, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు డ్రెయినేజీలు పొంగిపొర్లుతున్నాయి. మండల పరిధిలోని మందపాకల - చింతకోళ్ల రహదారి వెంబడి ఉన్న మురుగు కాలువలోని వలకట్లు తొలగించకపోవడంతో వరి నాట్లు నీట మునిగాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రత్నకోడు మేజర్ డ్రెయిన్‌లో సంగమేశ్వరం అవుట్ ఫాల్స్ స్లూయిస్ వరకు భారీ వలకట్లు ఉన్నాయని చెబుతున్నారు. డ్రెయినేజీ అధికారులకు తెలియపరచినప్పటికీ అధికారులు వలకట్లు తొలగింపు చర్యలు చేపట్టడం లేదని, అధికారులకు వలకట్ల నిర్వాహకులకు లావాదేవీలు ఉండడం కారణంగానే కన్నెత్తి చూడటం లేదని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే, ఉన్నతాధికారులు రైతుల సమస్యలను దృష్టిలో ఉంచుకుని వల కట్లను తొలగించేలా చూడాలని రైతులు కోరుతున్నారు.

మైనారిటీ గురుకుల పాఠశాలను అభివృద్ధి చేస్తాం

● మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ హసీంబేగ్



విద్యార్థుల సమస్యలు తెలుసుకుంటున్న హసీంబేగ్

మచిలీపట్నం టౌన్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): నగరంలోని మైనారిటీ గురుకుల విద్యాలయానికి శాశ్వత ప్రాతిపదికన భవనాలు నిర్మిస్తామని మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ హసీంబేగ్ అన్నారు. శుక్రవారం చిలకలపూడిలో అద్దె భవనంలో ఉంటున్న మైనారిటీ గురుకుల విద్యాలయాన్ని ఆయన సందర్శించారు. విద్యార్థులను పలుకరించారు. హాస్టల్‌లో భోజన వసతులను అడిగి తెలుసుకున్నారు. గురుకులంలోని ప్రిన్సిపాల్, లెక్చరర్లతో మాట్లాడారు. విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేశారు. పేద మైనారిటీ విద్యార్థులు ఉన్నత స్థితికి ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

అర్బన్ బ్యాంకుకు పూర్వవైభవం తీసుకురండి



అర్బన్ బ్యాంకు అధ్యక్షుడు దిలీప్‌కుమార్‌ను అభినందిస్తున్న గోపు సత్యనారాయణ

మచిలీపట్నం టౌన్, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): బందరులో 105 ఏళ్ల క్రితం స్థాపించిన అర్బన్ బ్యాంకుకు పూర్వ వైభవం తీసుకుని రావాలని బ్యాంకు నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన ఐ.దిలీప్‌కుమార్‌ను తెలుగురైతు అధ్యక్షుడు జిల్లా గోపు సత్యనారాయణ కోరారు. శుక్రవారం దిలీప్‌ను గోపు సత్యనారాయణ అభినందించారు. బ్యాంకు ద్వారా మధ్య తరగతి, సన్న, చిన్నకారు వ్యాపారులకు రుణాలు ఇవ్వాలని కోరారు.

మత్తు పదార్థాల వినియోగంతో అనర్థాలు

గూడూరు, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): మత్తు పదార్థాల వినియోగంతో అనేక అనర్థాలు కలుగుతాయని ట్రైనీ ఎస్సై షేక్ బషీరా తెలిపారు. శుక్రవారం గూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు బాల్యవివాహాల వల్ల కలిగే నష్టాలు, పోక్సో చట్టం, ఈవ్‌టీజింగ్ తదితర అంశాలపై బషీరా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె.ఎస్.ఎన్. మూర్తి, పీడీలు మత్తి అరుణ, చిలుకోటి రాజేష్ పాల్గొన్నారు.

దివి రైతాంగ సమస్యలు పరిష్కరించండి



మంత్రి నిమ్మల రామానాయుడుకు సమస్యలు వివరిస్తున్న విక్కుర్తి శ్రీనివాస్

అవనిగడ్డ, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): దివి ప్రాంతంలోని రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని మంత్రి నిమ్మల రామానాయుడును విక్కుర్తి వీరరాఘవయ్య ట్రస్ట్ అధినేత, పారిశ్రామికవేత్త విక్కుర్తి శ్రీనివాసరావు కోరారు. పాలకొల్లులోని రామానాయుడు స్వగృహంలో ఆయనను కలిశారు. అవనిగడ్డ నియోజకవర్గ పరిధిలోని కోడూరు, నాగాయలంక మండలాల పరిధిలో సముద్రపు నీరు ఎగతట్టి పంట పొలాల్లోకి సముద్రపు నీరు చేరుతోందని, దాదాపు 5 వేల ఎకరాల్లో ఐదారేళ్లుగా రైతులు సాగు చేయలేకపోతున్నారని తెలిపారు. ఈ సమస్యను పరిష్కరించాలని మంత్రిని ఆయన కోరారు. నిమ్మల రామానాయుడు ఇరిగేషన్ శాఖకు తన పనుల ద్వారా వన్నెతెచ్చారని అన్నారు. మంత్రిని విక్కుర్తి శ్రీనివాస్ ఘనంగా సత్కరించారు.

బస్సు ప్రమాద ఘటన బాధాకరం

● బూరగడ్డ వేదవ్యాస్, విక్కుర్తి శ్రీనివాస్ దిగ్భ్రాంతి

మచిలీపట్నం టౌన్/అవనిగడ్డ, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి) : కర్నూలు జిల్లాలో ఘోరమైన బస్సు ప్రమాదం తమను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూరగడ్డ వేదవ్యాస్, విక్కుర్తి వీరరాఘవయ్య ట్రస్ట్ చైర్మన్, పారిశ్రామిక వేత్త విక్కుర్తి శ్రీనివాస్ శుక్రవారం వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. ప్రమాదానికి గురైన బస్సు నుంచి బయటికి రాలేక పలువురు సజీవ దహనం కావడం అత్యంత బాధాకరమైన ఘటన అని, మృతుల కుటుంబాలకు, గాయపడిన వారికి కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని వారు స్పష్టం చేశారు.

నిత్యాన్నదానానికి విరాళం

మోపిదేవి, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న నిత్యాన్నదాన పథకానికి కంకిపాడు మండలం కానరనేనివారిపాలేనికు చెందిన రావి వెంకటేశ్వరరావు- స్వప్న దంపతులు రూ.లక్ష, విజయవాడ పడమట లంకకు చెందిన బి.శ్రీనివాసరావు-హిమబిందు రూ.1,11,116 విరాళమిచ్చారు. శుక్రవారం వారిరువురు ఆలయానికి విచ్చేసి స్వామిని దర్శించుకున్నాక విరాళాలను ఆలయ ఈవో దాసరి శ్రీరామవరప్రసాదరావు, ఆలయ పర్యవేక్షకుడు మధుసూదనరావుకు అందించారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి దుర్మరణం

గూడూరు, అక్టోబరు 24 (ఆంధ్రజ్యోతి): మచిలీపట్నం-విజయవాడ జాతీయ రహదారిపై తరకటూరుపాలెం సమీపంలో శుక్రవారం రాత్రి గుర్తుతెలియని వాహనం ఢీకొని సుమారు 55 సంవత్సరాల వ్యక్తి దుర్మరణం చెందాడు. మృతుడి ఆచూకీ తెలియలేదు. దేహంపై నీలం రంగు చొక్కా ఉంది. వివరాలు తెలిసిన వారు పోలీసులకు తెలపాలని ప్రొబేషనరీ ఎస్సై షేక్ బషీరా సూచించారు.

ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

GOLD FINANCE
» బంగారం కొనబడును, బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు తీసుకుంటాం. (స్పాట్ క్యాష్) సంప్ర : 88024 89999
AJB-235849

BUILDING FOR SALE COMMERCIAL
» విజయవాడ పెటర్నరీ కాలనీ సర్వీసు రోడ్డులో బేకర్స్ ఇన్ దగ్గర 3 అంతస్తుల (291 గజాలు) కమర్షియల్ బిల్డింగ్ అమ్మకానికి కలదు. సంప్ర. 80087 92222
AJB-293

EDUCATION
» ఆంధ్రా, నాగార్జున యూనివర్శిటీల ద్వారా Degree, P.G, MBA, MCA, డైరెక్టు 10th ఒకే సం.లో ఇంటర్, భవ్య అకాడమి (Since : 2001) ✆ 99486 65678
AJB -115

PLOT FOR SALE
» విజయవాడ ప్లానింగ్ ఓపెన్ ఫ్లాట్స్ & విల్లాస్. గన్నవరం to పురుషోత్తపట్నం 100 అ. రోడ్ HCL, మేధ, ఎయిర్‌పోర్ట్ 2 KM రాంకీ టవర్స్ ఎదురుగా 10 ఎకరాల CRDA, RERA 50% బ్యాంక్‌లోన్. గజం 21,500/- Hyma Prasad సెల్:99596 45468
AJB-314

DISTANCE EDUCATION
» శ్రీనివాస డిస్టెన్స్ ఎడ్యుకేషన్: 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్శిటీ ద్వారా BA, B.Com, B.Sc., M.Com, MBA, MCA. ✆ 99493 08940
AJB-235780

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

FLATS FOR SALE
★ Posh - 3BHK ఫ్లోరుకి – ఒకటి పుల్లీ ఫర్నిష్డ్ పటమటలంక 1700sft 70గ' GST లేదు. 95L.
Ph: 9848419818
AJH-3208

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం
GST 5%
REAL ESTATE | SITUATION VACANT | TO LET | AUTOMOTIVE | COMPUTERS | HEALTH CARE | EDUCATION | ENTERTAINMENT
రూ॥ 220/-
కలర్ 30% EXTRA
మచిలీపట్నం : 99854 11610, గుడివాడ : 99854 09737, చల్లపల్లి : 99854 11331, మైలవరం : 99854 00421, నందిగామ : 99854 11620, నూజివీడు : 99854 02464, తిరువూరు : 99854 09207, ఉయ్యూరు, పామర్రు : 99854 09737

పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేయాలనుకుంటున్నారా...?
మీ కుటుంబ సభ్యులలో
మీ బంధుమిత్రులలో
మీ సహోద్యోగులలో
ఎవరైనా పదవీ విరమణ చేస్తున్నారా?
అయితే వారికి తీపి గుర్తుగా
'ఆంధ్రజ్యోతి' ద్వారా అందించండి
ఆత్మీయ శుభాకాంక్షలు
GST 5% Extra
ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి బిల్డింగ్స్, సర్వే నెం. 70/1 & 2, వెదురుపావులూరు, ముస్తాబాద, గన్నవరం మండలం, కృష్ణాజిల్లా.
అందిస్తోంది
సిటీ / జిల్లా ప్రకటనలకు 25% డిస్కౌంట్
జోన్ ప్రకటనలకు 15% డిస్కౌంట్
మచిలీపట్నం, పెడన : 99854 11610,
చల్లపల్లి : 99854 11331, గుడివాడ : 99854 09737,
ఉయ్యూరు, పామర్రు : 99854 09737